కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : శనివారం 10 ఆగస్టు 2024
సంపుటి: 14, సంచిక: 127, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## జయా బచ్చన్‌కు కోపం వచ్చింది



### జయా అమితాబ్ బచ్చన్‌గా పిలవడంపై అభ్యంతరం

**రాజ్యసభ చైర్మన్ తీరుకు నిరసనగా వాకౌట్**

**మద్దతు పలికిన సోనియా గాంధీ**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 9(నిఘా న్యూస్):** రాజ్యసభ ఎంపీ, సమాజ్‌వాదీ పార్టీ నాయకురాలు జయా బచ్చన్ మరోమారు కోపానికి వచ్చారు. తన పేరును పదేపదే జయా అమితాబ్ బచ్చన్‌గా పిలవడంపై అభ్యంతరం తెలిపారు. మహిళలకు సొంతంగా పేర్లు ఉండవా అంటూ -వివరాలు2లో

## నీట్-పీజీ పరీక్ష... వాయిదా కుదరదు

### వాయిదా పిటిషన్లను తిరస్కరించిన సుప్రీం



**న్యూఢిల్లీ ఆగస్ట్ 9(నిఘా న్యూస్)** నీట్-పీజీ పరీక్షను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ పరీక్షను వాయిదా వేసి విద్యార్థుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టలేమని వ్యాఖ్యానించింది. దేశంలో -వివరాలు2లో



## ఆగష్టు 15లోపు... రెండు లక్షల రుణమాఫీ

### డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి

**ఖమ్మం ఆగస్ట్ 9 (నిఘా న్యూస్)** రెండు లక్షల వరకు ఆగష్టు 15లోపు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఆగస్ట్ 15లోపు రుణాలు వైరాలో భారీ రైతు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. వైరా నుంచి ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులకు రుణ విముక్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారని, కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టడం కోసం వైరా సభలో రైతులు పండుగ లాగా పాల్గొని మన రైతాంగ సోదరులు మంచి సందేశం ఇచ్చేలా సభ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 2 లక్షల రైతుల రుణ మాఫీ చేస్తాం -వివరాలు2లో

# ఇకపై తెలంగాణ... ది ఫ్యూచర్ స్టేట్

### మెట్రోసిటీగా ఎదిగిన హైదరాబాద్‌లో మరో మహానగర నిర్మాణం

- అమెరికాలో నిత్యం తమలో స్ఫూర్తి నింపేలా ఆయా రాష్ట్రాలకు ట్యాగ్ లైన్లు
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు
- ఇండియన్ కాన్సులేట్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్
- తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా రేవంత్‌రెడ్డి ముందడుగు
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు హైదరాబాద్ రావాలని విజ్ఞప్తి
- పెట్టుబడులే లక్ష్యంగా అమెరికాలో రేవంత్ పర్యటన



**హైదరాబాద్ ఆగస్ట్ 9(నిఘా న్యూస్)** ఇకపై తెలంగాణను 'ఫ్యూచర్ స్టేట్' అనే ట్యాగ్ లైన్‌తో పిలుద్దామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో ఫ్యూచర్ స్టేట్‌కు తెలంగాణ పర్యాయ పదంగా నిలుస్తుందని చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. టెక్ యూనికార్న్ సీఈవోలను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఐటీ యూనికార్న్ ప్రతినిధులను తెలంగాణకు ఆహ్వానించారు. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చుదిద్దుకుందామని సీఎం పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి -వివరాలు2లో



## బంగ్లాలో హిందువులపై దాడులు

### ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం

**న్యూఢిల్లీ ఆగస్ట్ 9(నిఘా న్యూస్)** కల్లోలిత బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులు జరుగుతుండంపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో సరిహద్దులో నెలకొన్న పరిస్థితులను సవిరీక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో భారతీయులు, హిందువులు, ఇతర మైనారిటీల భద్రతను ఈ కమిటీ పర్యవేక్షించనుంది. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఈ కమిటీ నియమించినట్లు కేంద్ర హోంశాఖ వెల్లడిరచింది. 'బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుపై ప్రస్తుత పరిస్థితిని సవిరీక్షించడానికి మోదీ ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో ఉన్న భారతీయులు, హిందువులతోపాటు ఇతర మైనారిటీ వర్గాల భద్రతకు సంబంధించి అక్కడి ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేపడుతుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో దక్షిణ బెంగాల్, త్రిపుర విభాగాల బీఎస్ఎఫ్ ఐజీ స్థాయి అధికారులు, ల్యాండ్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో అట్టుడికిన బంగ్లాదేశ్‌లో ముహమ్మద్ యూనస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన విషయం తెలిసిందే. ప్రధానమంత్రి హోదాకు సమానమైన ముఖ్య సలహాదారుగా వ్యవహరిస్తోన్న యూనస్, పౌరుల భద్రతకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. వారిపై దాడుల్ని ఆపడం ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. అయితే, కల్లోలిత దేశంలో హిందువులు సహా మైనారిటీ వర్గాలపై దాడులు జరుగుతుండటం భారత్ సహా పలు దేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

## నచ్చిన దుస్తులు ధరించే స్వేచ్ఛ ఉండాలి

### కాలేజీ క్యాంపస్‌లో హిజాబ్, బుర్ఖా నిఖాబ్ నిషేధం సరికాదు

### చెంబూరు కళాశాల ఉత్తర్వులపై స్టే విధించిన సుప్రీం



**న్యూఢిల్లీ ఆగస్ట్ 9(నిఘా న్యూస్)** కాలేజీ క్యాంపస్‌లో హిజాబ్, బుర్ఖా, నిఖాబ్ ధరించకూడదంటూ చెంబూరు కళాశాల జారీ చేసిన సర్క్యులర్‌పై సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం స్టే విధించింది. ముంబయిలోని -వివరాలు2లో

## వక్ఫ్ ఆస్తుల రక్షణకు జెపిసి

### నలుగురు తెలుగు ఎంపిలకు చోటు




**న్యూఢిల్లి ఆగస్ట్ 9(నిఘా న్యూస్)** వక్ఫ్ సవరణ చట్టం బిల్లుపై 21 మంది లోక్‌సభ, 10 మంది రాజ్యసభ ఎంపీలతో సంయుక్త పార్లమెంటరీ కమిటీ జేపీసీని నియమించారు. ఇందులో నలుగురు తెలుగు ఎంపీలకు అవకాశం లభించింది. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ(హైదరాబాద్), భాజపా ఎంపీ డీకే అరుణ (మహబూబ్‌నగర్), తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు(నరసరావుపేట), వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి(రాజ్యసభ) సభ్యులుగా ఉంటారు. వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు తెచ్చే దిశగా రూపొందించిన సవరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం -వివరాలు2లో

## విత్తనాలు కావాలని అడగడమే నేరమా!

### విత్తన కొరత లేదని చెప్పగలరా అచ్చన్నాయుడుపై మండిపడ్డ షర్మిల



**అమరావతి ఆగస్ట్ 9(నిఘా న్యూస్)** విత్తనాల కొరతపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ఇచ్చిన వివరణ తలా తోక లేనిదని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. సాగర్ కుడికాలువ కింద రైతులకు విత్తన కొరత లేదని గుండె విరీద చెయ్యి వేసుకొని -వివరాలు2లో



## సీఐడీ అదనపు ఎస్పీకి... బెయిల్ నిరాకరించిన హైకోర్టు

### ఉండి ఎమ్మెల్యే రఘురామ టార్చర్ కేసు

**అమరావతి ఆగస్ట్ 9(నిఘా న్యూస్)** ఉండి ఎమ్మెల్యే రఘు రామకృష్ణ రాజుకు కస్టోడియల్ టార్చర్ కేసులో అప్పటి సీఐడీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు చుక్కెదురైంది. ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. రఘురామ ఫిర్యాదుతో గుంటూరులోని నగరపాలెం పోలీసులు నమోదు చేసిన కేసుపై విజయ్‌పాల్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. రఘురామకు కస్టోడియల్ టార్చర్‌లో గాయాలైనట్లు గతంలో సుప్రీంకోర్టు అభిప్రాయపడిందని సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. విజయ్‌పాల్‌కు ముందస్తు, మధ్యంతర బెయిల్ ఇవ్వొద్దని కోరారు. ఈ వాదనను పరిగణనలోకి -వివరాలు2లో

## హత్య కేసులో చంద్రబాబును చేర్చాలి

### మాజీ ముఖ్యమంత్రి జగన్ డిమాండ్



**నంద్యాల ఆగస్ట్ 9(నిఘా న్యూస్)** రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన కొనసాగుతోందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏపీలో కూటమి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెడ్ బుక్ పాలన సాగిస్తున్నారు. ఊళ్లలో ఆధిపత్యం కోసం వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. రాళ్లు, రాడ్లు, కత్తులతో గ్రామంలో దాడులు చేస్తున్నారు. ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. రాష్ట్రంలో ఆరాచక పాలన జరుగుతుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన కాదు. రెడ్ బుక్ పాలన చేస్తున్నారని అన్నారు. ఏపీలో లా అండ్ ఆర్డర్ నాశనం చేస్తున్నారు. ఏపీలో జరుగుతున్న హత్యల్లో చంద్రబాబు, లోకేష్‌లను ముద్దాయిలుగా చేర్చాలన్నారు. కేవలం ఆధిపత్యం కోసమే దాడులకు తెగబడుతున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. కావాలనే భయానక వాతావరణం సృష్టిస్తున్నారని.. ఇదెక్కడి పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతారామపురంలో హత్యకు గురైన సుబ్బారాయుడు కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ పరామర్శించారు. ఈ క్రమంలో వారి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా -వివరాలు2లో

## జగన్ గారు... ఎమ్మెల్యేగా గెలిపించినోళ్లకైనా న్యాయం చేయండి

### అసెంబ్లీకి వచ్చి వారి గొంతు వినిపించండి

**శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు విజ్ఞప్తి**



**కాకినాడ ఆగస్ట్ 9(నిఘా న్యూస్)** జగన్ ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వచ్చి నియోజకవర్గ సమస్యలపై మాట్లాడాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు చేశారు. పిఠాపురంలో అయ్యన్నపాత్రుడు పర్యటించిన సందర్భంగా అయ్యన్న విరీడియాతో మాట్లాడారు. జగన్ ఇప్పుడు సీఎం కాదు, ఒక ఎమ్మెల్యే మాత్రమే -వివరాలు2లో



## జైలుకెళ్లొచ్చినోళ్లు... పెద్ద నేతలు అవుతారు

### 11 కిలోల బరువు తగ్గిన కవిత

**తీహార్ జైలులో అధ్వాన్నంగా పరిస్థితులు: కేటీఆర్**

**హైదరాబాద్ ఆగస్ట్ 9(నిఘా న్యూస్)** ఢిల్లీ మద్యం కేసులో ఆప్ నేత మనీశ్ సిసోడియాకు బెయిల్ వచ్చిందని అరవింద్ కేజ్రీవాల్, కవితకు కూడా వస్తుందని భావిస్తున్నామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఛార్జ్‌షీట్ వేశాక జైల్లో ఉంచాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కవితకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశామన్నారు. త్వరలోనే బెయిల్ వస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. జైల్లో కవిత 11 కిలోల బరువు తగ్గారని, బీపీ, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవిత అరెస్టయి తీహార్ జైలులో ఉన్నారు. కవితను బయటకు -వివరాలు2లో

## షెడ్యూల్ కులాల కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా రాజేశ్వర్



కరీంనగర్ ఆగస్టు 9 (నిఘా న్యూస్) నగరంలో శుక్రవారం స్థానిక కారణగడ్డ కార్యాలయంలో జరిగిన సర్వసభ సమావేశంలో కరీం నగర్ షెడ్యూల్ కులాల కాంట్రాక్ట్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో భాగంగా అధ్యక్షులుగా గంజి రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శిగా రతన్ బాబు ఉపాధ్యక్షులుగా రాజనర్సింహ ఇతర సభ్యులుగా నిరంజన్ శివకుమార్ దామోదర్ రావు ఎన్నికైనరు ఈ సందర్భంగా వారు ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా స్వచ్ఛదనం పచ్చదనం

వరంగల్ ఆగస్టు 9 (నిఘా న్యూస్) వరంగల్ నగరంలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం నిర్వాయిస్తున్న స్వచధనం పచ్చధనం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం ప్రోగ్రామును అటవీ పర్యాటక పర్యావరణ దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు ఆదేశాల మేరకు ఈరోజు స్థానిక 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో మంచినీటి అవగాహన సదస్సు నిర్వహించి డోర్ టు డోర్ వెళ్లి వాటర్ ను చెక్ చేసి ఏ విధంగా ఉంటే బాగుంటుందో ప్రజలకు చెప్పి వారికి మంచినీటిని ఎలా వాడాలో అవగాహన కల్పిస్తూ ఎస్సార్ తోట జిపిఎస్ స్కూల్ సీసీ రోడ్డు గుంతలు పడ్డ కాడ పూడ్చడం జరిగింది. అలాగే అంగన్వాడి సెంటర్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిపిఎస్ స్కూల్ కాంపౌండ్ లో మొక్కలు నాటడం జరిగింది మధ్యాహ్నం భోజనం వంటలు పిల్లలకు మంచిగా సరిపడా అందివ్వాలని చెప్పడం జరిగింది. ఎస్సార్ తోట కనకదుర్గ టెంపుల్ కీర్తి బార్ లైన్ పుట్నాల మిల్లు వాణి స్కూల్ ఏరియాలో తిరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్లోని ఆర్పీలు అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్లు స్పెషల్ ఆఫీసర్ ఏఈ ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్, వార్డ్ ఆఫీసర్ మున్సిపాలిటీ జవాన్ జీవన్ కుమార్, అర్బన్ మలేరియా సిబ్బంది, గవర్నమెంట్ టీచర్స్ జయప్రకాష్ రాజు డాక్టర్లు ఏఎన్ఎం ఇంజనీరింగ్ సెక్షన్,లైన్మెన్ సాంబయ్య, డివిజన్లోని ముఖ్య మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆగష్టు 15లోపు... రెండు లక్షల రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి

అని హామీ ఇచ్చామని, చేసి చూపిస్తున్నామని తెలిపారు. జూల్కై 15 న జీవో ఇచ్చామని.. 18 జూల్కైన ఒక లక్ష రూపాయల రుషమాఫీ 6,983 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రెండవ సారీ రూ.6190.02 కోట్లతో జూల్కై మాసంలో మళ్ళీ విడుదల చేశామన్నారు. లక్షన్నర వరకు రుణం ఉన్న వాళ్ళందరికి నేరుగా 12289 కోట్లు 16.29 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేశామని తెలిపారు. రాష్ట్ర బ్జడెట్లో రుణ మాఫీ ఒక్కటే కాదు, రైతు భీమాకి సంబంధించి ఒక వెయ్యి , 500 కోట్లు రైతుల తరుపున ప్రభుత్వం కడుతుందన్నారు. క్రాప్ట్ ఇన్సూరెన్స్ కూడా చేస్తున్నామన్నారు. రైతులు కట్టాల్సిన రూ.1,350 కోట్లు కడుతున్నామని వెల్లడిరచారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72 వేల కోట్లు కేటాయించామన్నారు. పండే ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఉద్యానవన పంటలు, డ్రిప్, సింప్లన్‌కు ఆధునీకరణకు నిధులు మంజూరు చేశామన్నారు. రూ.1,450 కోట్లతో పూర్తి చేసే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రీ డిజ్కెన్ చేసి సీతారామ పేరు పెట్టి కేసీఆర్ ప్రభుత్వం రూ.23 వేల కోట్లకు పెంచి దోపిడీ చేసిందని ఆరోపించారు. ఆనాటి నుంచి కాంగ్రెస్ ఖండిస్తూ వస్తోందన్నారు. రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టినా ఒక ఎకరాకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రుల సమక్షంలో రివ్యూ చేశామన్నారు. తక్కువ ఖర్చుతో నీళ్ళు పారించే విధానంతో అతి తక్కువ ఖర్చుతో కేవలం రూ.75 కోట్లతో లక్షన్నర ఎకరాలు పండించేలా సీతారామ ప్రాజెక్ట్ లింకు కెనాల్‌తో పనులు చేశామన్నారు. ఎన్ఎస్పీ లింకు , వైరా కెనాల్‌కు లింకు కలపటమే రేపటి కార్యక్రమమని... ఇదీ మా నిబద్ధతకు తార్కాణం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఇకపై తెలంగాణ... ది ఫ్యూచర్ స్టేట్

మొదటి పేజీ తరువాయి

కొత్త బ్రాండ్ తీసుకొచ్చారు. ఇకపై తెలంగాణను తెలంగాణ ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కొత్త నినాదాన్ని వీల్కైనంత త్వరగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇకపై రాష్ట్రానికి ఇదే ట్యాగ్‌లైన్‌గా నిలవనుందన్నారు.తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ముందడుగు వేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసురావడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ఆయన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచవ్యాప్తంగా అందరూ త్వరగా గుర్తుంచుకునేలా ట్యాగ్‌ల్కైన్ సూచించారు. ఇకపై తెలంగాణను తెలంగాణ దిఫ్యూచర్ స్టేట్‌గా పిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నాల్గో నగరంలో నిర్మిస్తున్నామని ఇందులో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో లాంటి ప్రాజెక్టలతో తెలంగాణ రాష్ట్రం భవిష్యత్ పూర్తిగా మారనుందన్న ఆయన,అందుకే దీన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా నామకరణం చేశామన్నారు. మెట్రోసిటీగా ఎదిగిన హైదరాబాద్‌ను మరింత విస్తరిస్తున్నామని కొత్తగా మరో మహానగరమే నిర్మిస్తున్నామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, పెట్టుబడులు పెట్టేందుకు తరలి రావాని కోరారు. అమెరికాలో ఏ నగరానికి ఆనగరం ప్రత్యేకమేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో వివిధ రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ప్రతి రాష్ట్రానికి దాని గుర్తింపు తెలియజేసేలా ఓ సరికొత్త ట్యాగ్‌లైన్ ఉండడాన్ని సీఎం రేవంత్ గమనించారు. అవుటాఫ్ మెనీ, వన్ అనేది న్యూయార్క్ నినాదం కాగా, టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారని తెలుసుకున్నారు. అలాగే కాలిఫోర్నియాకు యురేకా అనే ట్యాగ్‌ల్కైన్ ఉండడాన్ని గమనించారు. ఇదంతా ఎందుకు అని అక్కడి వారిని సంప్రదించగా, ఇదే తమ బ్రాండ్ నినాదమని చెప్పారు. ప్రజలకు బాగా గుర్తుండి పోవాలన్నా నిత్యం తమలో స్ఫూర్తి నింపేలా ఆయా రాష్ట్రాలకు ట్యాగ్‌లైన్లు పెట్టుకుంటారని తెలిసింది. అక్కడి ప్రజలకు ఎక్కువ ఆ రాష్ట్రం పేరు కన్నా ట్యాగ్‌లైన్లే గుర్తుంటాయని చెప్పారు. దీంతో అప్పటికప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ఓ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణది ఫ్యూచర్ స్టేట్ అంటూ నామకరణం చేశారు.ఇకపై రాష్ట్రాన్ని అందరూ ఇలాగే పిలవాలని పిలుపునిచ్చారు. ఫ్యూచర్ స్టేట్‌లో పెట్టుబడులు పెడితే వీరీ ఫ్యూచర్‌కు ఢోకా ఉండదని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రానున్నది అంతా ఏఐ టెక్నాలజీ కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఆ తరహా పరిశ్రమలను హైదరాబాద్ తీసుకొచ్చేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తోంది. ఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ స్వర్గధామమని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం సైతం



పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను అనుసరిస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు హైదరాబాద్ వచ్చి అక్కడి పరిస్థితులను చూసి పెట్టుబడులు పెట్టాలని కోరారు. ప్రభుత్వం తరఫున అన్ని అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి శీధర్‌బాబు హామీ ఇచ్చారు. ప్రపంచ టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూలమైన వాతావరణం ఉందన్నారు.

# హత్యా కేసులో చంద్రబాబును చేర్చాలి

మొదటి పేజీ తరువాయి

ఇచ్చారు. అనంతరం, వైఎస్ జగన్ విరీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది. మారణహెూమం సృష్టించే పాలన చేస్తున్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన అమలు చేస్తున్నారు. ఉళ్లలో ఆధిపత్యం కోసం వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ నాశనం చేస్తున్నారు. పోలింగ్ బూత్‌లో ఏజెంట్‌గా కూర్చున్నాడని చంపేశారు. పోలీసుల సమక్షంలోనే పెద్ద సుబ్బారాయుడిని చంపేశారు. సుబ్బారాయుడి భార్యపై కూడా దాడి చేశారు. పోలీసుల ఎదుటే నిందితులు ఉన్నా ఎందుకు పట్టుకోలేదు. నిందితులు పారిపోవడానికి పోలీసులు సహకరించారు. ఎవరి ప్రోద్భలంతో పోలీసులు నిందితులకు సహకరించారు. ప్రతీచోటా ఇలాంటి ఘటనలే జరుగుతున్నాయి. నిందితుల కాల్ డేటా చూస్తే ఎవరు చేయించారో తెలుస్తుంది. హత్య చేయించిన వారిని కూడా జ్కెల్లో పెట్టాలి. హత్య జరిగిన తర్వాత గ్రామానికి అడిషనల్ ఫోర్స్ ఎందుకు పంపలేదు. హత్య చేసిన వారిని ఎందుకు పట్టుకోలేదు. ఇంత జరుగుతున్నా అదనపు బలగాలు ఎందుకు రాలేదు. తుపాకులు, కత్తులు, రాడ్లు, కర్రలతో దాడులు చేస్తున్నారు. చంద్రబాబు, నారా లోకేష్ అండదండలతో ఎస్ఐ సమక్షంలో నరికేశారు. టీడీపీ ఎమ్మెల్యేలు విరీటింగ్స్ పెట్టి చంపండి అంటూ చెబుతున్నారు. ఈ హత్యల్లో చంద్రబాబు, లోకేష్‌లను కూడా ముద్దాయిలుగా చేర్చాలని అన్నారు. చంద్రబాబు మహిళలను మోసం చేశారు. ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు ఇస్తానని చెప్పి చంద్రబాబు మోసం చేశారు. ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పారు. మన ప్రభుత్వమే ఉండి ఉంటే ఇప్పటికే అందరికి రైతు భరోసా అందేదని వైఎస్ జగన్ అన్నారు. నంద్యాల జిల్లా సీతారామాపురంలో మృతి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త సుబ్బారాయుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లారు. పరామర్శ అనంతరం విరీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతోందని, ఎన్నికల ముందు ఇచ్చిన హావిరీలను అడుగుతారేమోనని సీఎం చంద్రబాబు భయానకం వాతావరణ కల్పిస్తున్నారంటూ జగన్ తనదైన శ్కెలిలో ఆరోపణలు చేశారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇంటింటికి టీడీపీ వాళ్లను పంపించి అనేక హావిరీలు ఇస్తామని చెప్పించారని, కానీ అధికారంలోకి రాగానే మోసం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. జగన్ అధికారంలో ఉండుంటే ప్రతి రైతుకు సొమ్ము అందేదని, అందరికీ సంక్షేమ పథకాలు అందేవని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆధిపత్యం కోసం దాడులు చేస్తూ లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టిస్తున్నారని, సీతారామాపురంలో సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు పోలింగ్ బూత్‌లో ఏజెంటుగా కూర్చున్నాడని, అతడిని దారుణంగా హత్య చేశారని ఆరోపణలు చేశారు. ఈ ఘటనతో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా అని అనుమానం కలుగుతోందని వ్యాఖ్యానించారు. నారపురెడ్డి అనే వ్యక్తి ఎస్కైకి ఫోన్ చేసినా పోలీసులు సకాలంలో స్పందించ లేదని, కొంతసేపటికి ఎస్కై ఊరికి వచ్చినా పై అధికారులకు ఫోన్లు చేస్తూ ప్రేక్షక పాత్ర పోషించారని నిందలు వేశారు. నారపురెడ్డి అనే వ్యక్తి ఫోన్ చేసినా పోలీసులు అదనపు బలగాలను పంపలేదని అన్నారు. సుబ్బరాయుడుని హత్య చేసిన వారిని పోలీసులు వెంటనే ఎందుకు అరెస్టు చేయలేదని జగన్ ప్రశ్నించారు. నిందితుల కాల్ డేటా బయటకు తీస్తే అసలు వ్యక్తులు వెలుగులోకి వస్తారని, కేవలం మర్డర్ చేసిన వారిపైనే కాదు, హత్య చేయించిన వారిపై కూడా కేసులు నమోదు చేయాలని జగన్ డిమాండ్ చేశారు. సీతారామాపురంలో హత్యకు గురైన సుబ్బారాయుడు కుటుంబానికి అండగా ఉంటానని, నిందితులకు కఠిన శిక్ష పడేంత వరకు న్యాయ పోరాటం చేస్తానని అన్నారు. ఇక సుబ్బరాయుడు కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించాలని జగన్ డిమాండ్ చేశారు. ఇక శ్రీశ్కెలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హత్యా రాజకీయాలను ప్రోత్సాహిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. మండలానికి ఇద్దరిని చంపాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి విరీటింగ్‌లో చెప్పారని, ఆ వీడియో సోషల్ విరీడియాలో వైరల్ అవుతోందని మాజీ సీఎం అన్నారు. బుడ్డా రాజశేఖర్ రెడ్డిపై పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయ లేదని ఆయన ప్రశ్నించారు.

# నచ్చిన దుస్తులు ధరించే స్వేచ్ఛ ఉండాలి

మొదటి పేజీ తరువాయి

ఎన్‌జి ఆచార్య, డికె మరాఠే కాలేజీకి చెందిన ముస్లిం విద్యార్థినులు దాఖలు చేసిన పటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కళాశాల విధించిన షరతులపై జస్టిస్ సంజీవ్‌ఖన్నా, సంజరుకుమార్ ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కాలేజీ యాజమాన్యం వాదనలపై జస్టిస్ సంజీవ్‌ఖన్నా ప్రశ్నలు లేవనెత్తారు. విద్యార్థుల పేర్లు మతాన్ని బహిర్గతం చేయడం లేదా నెంబర్స్ ద్వారా వారిని గుర్తించమని అడుగుతారా, అంటూ జస్టిస్ సంజరుకుమార్ ప్రశ్నించారు. కాలేజీ తరపు సీనియర్ న్యాయవాది మాధవి దివాన్ వాదనలు వినిపిస్తూ ఇది ప్రైవేట్ సంస్థ అని చెప్పగా, కాలేజీ ఎప్పటి నుంచి పని చేస్తుందని జస్టిస్ సంజరుకుమార్ ప్రశ్నించారు. 2008 నుంచి కళాశాల ఉనికిలో ఉందని చెప్పగా, ఇన్నాళ్లు విరీరు ఎందుకు సూచనలు చేయలేదు. మతాన్ని అకస్మాత్తుగా గుర్తించారా ఏళ్ల తర్వాత ఇలాంటి సూచనలు చేయడం దురదృష్టకరమని, తిలకం ధరించిన వారిని సైతం అనుమతించబోమని చెబుతారా, అంటూ జస్టిస్ ఖన్నా న్యాయవాదిని ప్రశ్నించారు. కాగా, 441 మంది ముస్లిం విద్యార్థులు కళాశాలకు సంతోషంగా హాజరవుతు న్నారని, కొందరు మాత్రమే అభ్యంతరం వ్యక్తం చేశారని తెలిపారు. అయితే నచ్చిన దుస్తులు ధరించేందుకు విద్యార్థులకు అవకాశం ఉండాలని న్యాయస్థానం తెలిపింది. ఈ విషయంలో స్పందన చెప్పాలని ముంబయి ఎడ్యుకేషన్ సొసైటీని సుప్రీంకోర్టు కోరింది. ఈమేరకు కళాశాలకు నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను నవంబర్‌కి వాయిదా వేసింది. స్టే ఆర్డర్‌ను ఎవరూ దుర్వినియోగం చేయొద్దని బెంచ్ స్పష్టం చేసింది. ఆర్డర్‌లో సవరణలు కోరేందుకు కళాశాల అధికారులకు అనుమతి ఇచ్చింది.

# విత్తనాలు కావాలని అడగడమే నేరమా!

మొదటి పేజీ తరువాయి

చెప్పగలరా అని ఆమె ప్రశ్నించారు. పల్నాడు జిల్లాలో కౌంటర్ల దగ్గర రైతుల పడుతున్న కష్టాలు విరీకు కనిపించడం లేదా అని నిలదీశారు. సంబంధిత శాఖ మంత్రిగా నేరుగా పరిస్థితి చూసే మాట్లాడుతున్నారా అని షర్మిల విస్మయం వ్యక్తం చేశారు. రాత్రంతా క్యూల్కైన్లో రైతులను నిలబెట్టడమా విరీ కూటమి ప్రభుత్వ ఏలుబడి అని ఆమె ప్రశ్నించారు. సంక్షోభం నుంచి సంక్షేమం అంటే కుండపోత వర్షంలో మహిళలను ఇబ్బందులు పాలు చేయడమే కాబోలు అని షర్మిల ఎద్దేవా చేశారు. రైతుల గురించి ప్రశ్నిస్తే సమాధానం చెప్పే దమ్ము లేక కుటుంబాన్ని గుంజుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వానికి రైతు సంక్షేమం పట్టకనే కదా విరీకు పట్టం కట్టింది, జగన్ నిండా ముంచారనే కదా 11 సీట్లకు పరిమితం చేసిందని టీడీపీ ప్రభుత్వంపై షర్మిల ప్రశ్నలు సంధించారు. మోసం చేశారనే కదా కనీసం ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వలేదని వైసీపీ పాలనపై షర్మిల విమర్శలు చేశారు. రైతులను వ్యతిరేకించే బీజేపీతో విరీరు కూటమి కట్టి, పక్షపాతిగా ఉంటామని హావిరీలు ఇచ్చి, గద్దెనెక్కి, ఇప్పుడు వాళ్లను వర్షంలో నిలబెట్టారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఇది విరీ సర్కారుకి న్యాయమా అని ప్రశ్నించారు. నాట్లు వేసిన 130 రోజుల్లోనే పంట చేతికి వస్తుందని జేజీఎల్ 384 రకం విత్తనాలను కావాలని అడగడం రైతులు చేసిన పాపం అంటారా అని నిలదీశారు. రైతు అడిగింది ఇవ్వాలని హక్కుగా మేము ప్రశ్నిస్తే రెచ్చగొట్టినట్లు ఎలా అవుతుందో, వ్యవసాయ శాఖ మంత్రి సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు.

## జయా బచ్చన్‌కు కోపం వచ్చింది

మొదటి పేజీ తరువాయి

ప్రశ్నించారు. ఆమెకు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ మద్దతుగా నిలిచారు. మరోసారి జయా బచ్చన్ పేరును జయా అమితాబ్ బచ్చన్‌గా రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సంబోధించడంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. దీనిపై దన్‌ఖడ్ ఆగ్రహం వ్యక్తంచేస్తూ నాకు పాఠాలు చెప్పొద్దు అని తీవ్రంగా స్పందించారు. దాంతో చైర్మన్ క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేయడంతో సభలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. చైర్మన్ వైఖరిని నిరసిస్తూ విపక్షాలు వాకౌట్ చేశాయి. దీనిపై జయ మీడియాతో మాట్లాడారు. చైర్మన్ ఉపయోగించిన స్వరాన్ని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా. మేం పాఠశాల విద్యార్థులం కాదు. మాలో కొందరు సీనియర్ సిటిజెన్లు కూడా ఉన్నారు. ప్రతిపక్ష నేత మాట్లాడేందుకు నిల్చున్న సమయంలో ఆయన మాట తీరు బాధించింది. మైక్ కట్ చేశారు. అలా ఎలా ప్రవర్తిస్తారు విరీరు సెలబ్రిటీ అయితే ఏంటి నేను పట్టించుకోనంటూ తీవ్ర పదజాలం వాడుతుంటారు. ఆయన పట్టించుకోవాలని నేను అడగడం లేదు. ఐదోసారి నేను రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నా, నాకు తెలీదా ఏం మాట్లాడాలో ఇలాంటి ప్రవర్తన గతంలో ఎన్నడూ చూడలేదు. దీనిపై క్షమాపణలు చెప్పాలి' అని ఆమె డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఆమె వెంట సోనియా గాంధీ కూడా ఉన్నారు. ఇటీవల రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణసింగ్, జయా అమితాబ్ బచ్చన్ మాట్లాడాలంటూ ఆహ్వానించారు. దీనిపై జయాబచ్చన్ అభ్యంతరం వ్యక్తంచేశారు. జయా బచ్చన్ అంటే సరిపోతుంది అంటూ పేర్కొన్నారు. 'రికార్డుల్లో మీ పూర్తి పేరు ఇలానే ఉంది' అంటూ చెప్పగా 'మహిళలకు స్వతహాగా గుర్తింపు లేదా అంటూ అసహనం వ్యక్తం చేశారు.

## నీట్-పీజీ పరీక్ష... వాయిదా కుదరదు

మొదటి పేజీ తరువాయి

వైద్య విద్య పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరేందుకు ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. ఈ తీర్పుతో షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 11న ఆదివారం ఈ పరీక్ష జరగనుంది. గత ఏడేళ్లుగా నీట్ పీజీ పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తోంది. ఇప్పటివరకు పేపర్ లీకేజీ ఆరోపణలు రాలేదు. అయితే, నీట్–యూజీ 2024 పరీక్షపై దేశ వ్యాప్తంగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం కావడంతో, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నీట్ పీజీ పరీక్షను కేంద్రం వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా 185 నగరాల్లో ఆగస్టు 11న కంప్యూటర్ ఆధారిత విధానంలో రెండు షిఫ్టుల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష ఆధారంగా మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

## సీఐడీ అదనపు ఎస్పీకి... బెయిల్ నిరాకరించిన హైకోర్టు

మొదటి పేజీ తరువాయి

తీసుకొని మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వడానికి ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. మరోవైపు పిటిషనర్ తరపున జీవీఎస్ కిశోర్ కుమార్ వాదనలు వినిపించారు. నిబంధనల ప్రకారమే రఘురామ కృష్ణరాజును విచారించామని, కస్టోడియల్ టార్చర్ జరగలేదన్నారు. పిటిషనర్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని, ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టును కోరారు. 2021 మేలో తనపై రాజద్రోహం కేసు నమోదు చేసి సీఐడీ అధికారులు రాత్రంతా కస్టడీలో నిర్బంధించి హతమార్చేందుకు యత్నించారని రఘురామ కృష్ణ రాజు ఇటీవల నగరంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మాజీ సీఎం జగన్, అప్పటి సీఐడీ విభాగాధిపతి పీవీ సునీల్ కుమార్, అప్పటి నిఘా విభాగాధిపతి పీఎస్ఆర్ ఆంజనేయులు, సీఐడీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్ తదితరులపై కేసు నమోదు చేశారు.

## జైలుకెళ్ళొచ్చినోళ్ళు... పెద్ద నేతలు అవుతారు

మొదటి పేజీ తరువాయి

తీసుకొచ్చేందుకు తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఎలాంటి సానుకూల ఫలితం రాలేదు. తీహార్ జ్కెలులో ఉన్న కవితతో మరోసారి భేటీ అయ్యారు కేటీఆర్. అనంతరం ఆయన విరీడియాతో మాట్లాడుతూ చేస్తూ కవితకు వచ్చేవారం బెయిల్ వచ్చే అవకాశం ఉందన్నారు. కవిత జైల్లో చాలా ఇబ్బందులు పడుతుందన్న కేటీఆర్, ఇప్పటికి 11 కిలోల బరువు తగ్గిందన్నారు. లిక్కర్ కేసులో అరెస్టైన అయిన బీపీతో బాధపడుతుందని... రోజుకు రెండు బీపీ టాబ్లెట్లు వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. 11 వేలమంది ఖ్కెదీల సామర్థ్యం ఉన్న జ్కెలులో 30 వేలమంది ఖ్కెదీలున్నారు. జ్కెలు పరిశుభ్రంగా లేదు. జ్కెలుకు వెళ్లి వచ్చిన వాళ్ళు భవిష్యత్‌లో పెద్ద లీడర్లు అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. దేశంలో రాజకీయకోణంలో కోట్లాడేవారికి ఇలాంటివి తప్పవు అంటూ, బెయిల్ కోసం మరోసారి అప్పీలు చేశామన్నారు. ఇదే కేసులో అరెస్టైన సిసోడియా బెయిల్ అంశంపై స్పందిస్తూ ఆయనకు బెయిల్ వచ్చింది కాబట్టి మిగతా వాళ్లకు కూడా వస్తుందని భావిస్తున్నామన్నారు.

## వక్ఫ్ ఆస్తుల రక్షణకు జెపిసి

మొదటి పేజీ తరువాయి

కాస్త వెనక్కి తగ్గిన సంగతి తెలిసిందే. గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై విపక్షాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపించనున్నట్లు కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు.

# సిఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభంలో సినీ తారల సందడి



కరీంనగర్ ఆగస్టు 9 (నిఘా న్యూస్) కరీంనగర్ మార్కెట్ రోడ్ లో నూతనంగా ఏర్పడిన సీఎంఆర్ షాపింగ్ మాల్ను ప్రముఖ వైద్యులు డాక్టర్ భూమిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో అనేక షాపింగ్ మాల్ ఏర్పాటుచేసి ప్రపంచ స్థాయి అనుభూతిని కలిగించేలా అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా దుస్తులను అందిస్తున్నామని తెలిపారు. అదే విధంగా కరీంనగర్లో నూతనంగా ఈ షాపింగ్ మాల్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో కరీంనగర్ వేగంగా అభివృద్ధి చెందుతున్న చెందుతుందని అందుకే ఈ సంస్థను ఇక్కడ ప్రారంభించారు. 40 సంవత్సరాల కాలంలో 32వ షోరూంను కరీంనగర్లో ప్రారంభించడం ఆనందంగా ఉందని షోరూం మేనేజింగ్ డైరెక్టర్ బాలాజీ అన్నారు.

### అలరించిన సినీ తారలు

సిఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రముఖ సినీ తారలు పాయల్ రాజపుత్, సంయుక్త మిన్నన్ లు కరీంనగర్ వచ్చేసి అందర్నీ అలరించారు. వినియోగదారులతో మాట మంతి కలిపారు. తమ ప్రజలు సొయలు డ్యాన్సులతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి చల్మెడ అనంతరావు హాస్పిటల్ ఎండి లక్ష్మి నరసింహ రావు ప్రముఖ వైద్యులు సూర్యనారాయణ రెడ్డి రమాదేవి తదితరులు హాజరైనారు.



గోకవరం పోలీస్ స్టేషన్ లో నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ గా నియమితులైన పవన్ కుమార్ ను శుక్రవారం గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, వైకాపా నాయకుడు బదిరెడ్డి రెడ్డయ్య మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎస్సై హయంలో గోకవరం స్టేషన్ లో శాంతి భద్రతలు సక్రమంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

-గోకవరం, ఆగస్టు 9 (నిఘా న్యూస్):

## లోకేశ్వరంలో ఘనంగా నాగుల పంచమి



**లోకేశ్వరం, ఆగస్టు 9(నిఘా న్యూస్):** మండలకేంద్రమైన లోకేశ్వరంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం నాగుల పంచమి వేడుకలను మహిళలలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు,చిన్నారులు కొత్త వస్త్రాలు ధరించి గ్రామ సమీపంలో గల పుట్టలో పాలు పోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తమ సోదరుల కళ్ళను పాలతో కడిగి నిండునూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించారు. గ్రామాల్లోని ఆలయాల్లో నాగుల పంచమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. శివాలయంలో పూజలు నిర్వహించేందుకు
భక్తులు తరలి వచ్చారు.

## ఎరువుల కోసం బారులు తీరిన రైతులు



**లోకేశ్వరం, ఆగష్టు 9 (నిఘా న్యూస్):** మండల రైతులకు ఎరువుల కొరత తప్పడం లేదు వర్షాలు కురుస్తుండటంతో పంటలకు ఎరువులు వేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఎరువుల కొరత ఏర్పడడంతో మండలంలోని ప్రాథమిక సహకార సంఘం గోదాం వద్ద ఎరువుల కోసం శుక్రవారం ఉదయం నుంచే రైతులు బారులు తీరగా లైన్లో నిలబడలేని రైతులు చెప్పులను లైన్లో పెట్టి రోడ్డుపై బైఠాయించారు. ముందు వచ్చినవారికి టోకెన్ ఇవ్వాలని అన్నారు. రైతులకు సరిపడే ఎరువులను అందుబాటులో ఉంచాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఎస్టి వర్గీకరణ చేపట్టండి

### ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం



**లోకేశ్వరం, ఆగష్టు 9 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని లో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగాజరుపుకున్నారు. కొమరం భీం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీవర్గీకరణ చేపట్టి నాయక్ పోడ్ లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు గోనేటి రాందాస్ హన్మంతు శంకర్ హావర్గ నారాయణ, అల్లోళ్ల పెద్దసాయిలు మెట్టు నరేష్,గోనేటి జగదీష్,సిరిపెల్లి శేఖర్, నీళగిరి గంగాధర్, సందీప్ సంఘంనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రం ప్రారంభం



**ముస్తాబాద్, ఆగష్టు 9 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో భాను భరత్ మీసేవ కేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జల రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామ ప్రజలు ఇట్టి మీ సేవ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాజు కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి నమ్మకమైన సేవలను అందించాలని మీసేవ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,గూడెం మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రావు, మాజీ ఎంపిటిసి బొప్ప శ్రీధర్, మాజీ ఎంపీపీ శంకర్, కాంగ్రెస్ పార్టీ గూడెం గ్రామశాఖ అధ్యక్షుడు బాలయ్య,కాంగ్రెస్ నాయకులు రమేష్, గిరిధర్ రావు,లింగం, నరేష్,బట్టు భరత్,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో ఘనంగా ఆదివాసి దినోత్సవం



**ఇల్లందు, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** ఇల్లందు మండల బాలాజీ నగర్ పంచాయతీలో ఆదివాసి ఐక్య కార్యచరణ సమితి మండల నాయకులు పొడుగు రాంబాబు. చీమల మల్లేష్.సుర్ణ పాక హనుమంత్ గుండాల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొడుగు రాంబాబు మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆదివాసుల చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కాలరాస్తూనే వస్తుందన్నారు. ఆదివాసి హక్కుల కోసం భూమి కోసం భుక్తి కోసం వివక్షలేని సమాజం కోసం ఇంకా ఉద్యమిస్తూనే ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా ఆదివాసులు అనిచివేతకు గురవుతున్నారన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి చట్టాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అధికారులు ముందుకు రావడం లేదు. ఆదివాసీల పక్షాన మాట్లాడవలసిన ఆదివాసీ నాయకులు వాళ్ల వాళ్ల పార్టీల జెండాలను ఎజెండాలను మోస్తున్నారు తప్ప ఏ ఒక్క ఆదివాసికి అన్యాయం జరిగినా, ఆదివాసీల పక్షాన మాట్లాడాల్సిన నాయకుడు నేటికీ కరువయ్యాడు అంటున్నారు. షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ చట్టాలు ఉన్నప్పటికీ ఆ చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఆదివాసీలంతా సంఘటితమై పోరాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదివాసి మహిళా నాయకురాలు మాజీ సర్పంచ్ పాయం స్వాతి హాజరై కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి ఆదివాసి అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాటి లక్ష్మీనారాయణ పూసం రవి చీమల మానస పొడుగు విజయ. రమాదేవి లక్ష్మి ఊకే అనసూర్య రఘు తదితరులు పాల్గొన్నారు,

# న్యాయవాద దంపతులపై దాడికి నిరసన

### హయత్ నగర్ కోర్టులో విధుల బహిష్కరణ




**హయత్ నగర్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** జనగామ పోలీస్ స్టేషన్ లో న్యాయవాద దంపతులపై జరిగిన దాడికి నిరసనగా హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో కోర్టు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ జనగామ పోలీస్ లు న్యాయవాద దంపతులపై పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిపిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఈ దాడిలో పాల్గొన్న పోలీస్ సీఐ, ఎస్ఐ,ఇతర పోలీస్ సిబ్బందిని వెంటనే విధుల నుండి తొలగించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హయత్ నగర్ హైవే రోడ్డుపై రాస్తా రోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ బార్ అసోసియేషన్ సెక్రటరీ నందుటి సంతోష్ కుమార్ గౌడ్, సీనియర్ న్యాయవాది మోడెం ప్రభాకర్ గౌడ్, జాయింట్ సెక్రటరీ బండి నరేష్, లైబ్రరియన్ మేకల సతీష్, ట్రెషరర్ తోరుపనోరి ఈశ్వర్ గౌడ్, లేడీ సెక్రటరీ తూమ్ సరిత, గేమ్స్ సెక్రటరీ శివ కుమార్ కార్యవర్గ సభ్యులు పొట్లపల్లి యాదయ్య గౌడ్, ఎర్రబెల్లి మహేందర్ రెడ్డి సోమపంగు రాజేష్, రాజేంద్ర కుమార్, సునుగంటి జయసుధ,అద్దంకి ప్రియా మాధురి, న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తులకు దుర్గమ్మ వారి తీర్థ ప్రసాదాలు పంపిణి: కంబాల



**గోకవరం, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** గత కొన్నేళ్ళుగా ప్రతి శుక్రవారం స్థానిక దేవి చౌక్ శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో 50 కేజీల పులిహొర, డ్రైవర్ కాలనీ శ్రీ కనక దుర్గ అమ్మ వారి ఆలయం అలాగే గాదెలపాలెం గ్రామంలో వెలిసిన శ్రీ కనక దుర్గమ్మ అమ్మ వారి ఆలయం, దేవీపట్నం ఇందుకూరుపేట గ్రామంలోని శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో పులిహొర ప్రసాదాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి, అనంతరం భక్తులకు వితరణ చేస్తున్నట్లు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు.ఆయా గ్రామాల భక్తులందరూ అమ్మవారి తీర్థ ప్రసాదాలు తప్పకుండా స్వీకరించాలని కంబాల శ్రీనివాసరావు కోరారు. అమ్మవారి చల్లని ఆశీస్సులతో వారం వారం ఈ కార్యక్రమాలు జరుపుతూనే ఉంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డా.వల్లూరి జగన్నాధ రావు శర్మ, దేవి చౌక్ సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..?

### కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడిని పరామర్శించిన సిపిఐ నేతలు



**కరీంనగర్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రిలో నిన్న గాయపడి చికిత్స పొందుతున్న బాలుడు హరిచందన్ పరామర్శించి వైద్యులను బాబు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న సిపిఐ నేతలు. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో చాలా ప్రాంతాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని వీటిని అరికట్టడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా విఫలం చెందారని వారు విమర్శించారు. విద్యానగర్ ప్రాంతంలో హరి నందన్ అనే మూడేళ్ల బాలుడి ని వీధి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచిందని ఇది చాలా బాధాకరమైన విషయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడు హరి నందన్ ను మేయర్, కమిషనర్ మున్సిపల్ అధికారులు ఎవరూ వెళ్లి పరామర్శించక పోవడం చూస్తుంటే వారికి ప్రజల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుంది అన్నారు. పాఠశాలలు, కళాశాలలు ఉన్న ప్రాంతాలలో ఈ కుక్కల బెడద తీవ్రంగా ఉందని పిల్లలు, మహిళలు అటువైపు వెళ్లాలంటే జంకు తున్నారని ఆరోపించారు. చాలా ప్రాంతాల్లో కుక్కలు మనుషుల మీదికి వస్తు దాడి చేస్తున్నాయని దీంతో అనారోగ్య పాలవుతున్నారని తెలిపారు. కుక్కలను నియంత్రించాల్సిన మున్సిపల్ వైద్యశాఖ అధికారులు వైఫల్యం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు చెంచల మురళి లక్ష్మీ రాజం, వినోద్ తదితరులు పరామర్శించారు.

# యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ



### ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ పటేల్

**రామంతాపూర్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు శివకాంత్, మల్లాపూర్ డివిజన్ ప్రధానకార్యదర్శి జయంత్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ సేన రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ ఫార్మషన్ డే సందర్భంగా రామంతాపూర్ లో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద, మల్లాపూర్ లో ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ప్రతిష్ట కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని యూత్ కాంగ్రెస్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తగిన ప్రాధాన్యత నిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ రెడ్డి మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కొప్పర సాయికిరణ్ గౌడ్ ప్రధానకార్యదర్శి కిషోర్, అశోక్ సచిన్, సునీల్, రేవంత్, వాసు,జయంత్, బోస్, భాను, భాస్కర్, ఆశు, శివ బాబీ,నాని, వినేష్, రాజు రాఘవేంద్ర యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధితునికి అండగా ఎమ్మెల్యే



**ముధోల్, ఆగష్టు 9 (నిఘా న్యూస్):** ఏజెంట్ మాయమాటలకు మోసపోయి ముధోల్ మండలంలోని రువి గ్రామానికి చెందిన రాథోడ్ నాందేవ్ కువైట్ లోని ఎడారి ప్రాంతంలో చిక్కుకు పోయాడు. ఇటీవల సోషల్ మీడియా ద్వారా తన ఆర్త నాధాన్ని వినిపించడంతో స్పందించిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్. సంబంధిత కేంద్ర మంత్రితో ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడారు.అదేవిధంగా ఈ విషయాన్ని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి చరవాణిలో సమాచారం అందించారు.త్వరలోనే బాధితున్ని తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.కూతురు పెళ్లికి అప్పులు కావడంతో, అప్పు తీర్చడానికి కువైట్ వెళ్లిన బాధితుడు మండుటెండలో ఒంటెలు కాస్తూ విలువలడుతున్నాడు. ఎమ్మెల్యే రామరావు పటేల్ కుటుంబ సభ్యులతో, గ్రామస్తులతో మాట్లాడి బాధితున్ని క్షేమంగా రప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మల్కాజ్గిరిలో నాగుల చవితి పూజలు



**మల్కాజిగిరి, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** నాగుల చవితి సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వెంకటాద్రి నగర్ నాగదేవత ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, వైనాల ప్రవీణ్, ఫరీద్ సయ్యద్ మబ్బు కొండ గౌడ్, నాగేష్ గౌడ్, నరేందర్ గౌడ్, శోభ, ప్రభవతి, సుజాత సిరిగిరి రాజు శంకర్, పంజా శ్రీనివాస్ యాదవ్ వినోద్ యాదవ్ బాల్ రాజ్ యాదవ్ ఆగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ మౌలాలీ కోసం పనిచేద్దాం

### కార్పొరేటర్ సునీత యాదవ్



**మల్కాజిగిరి, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీ శుక్ర వారం జరిచిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బంది, ఆడమ్ స్కూల్ విద్యార్థులు, ప్రిన్సిపల్ ఆర్టీసీ కాలనీ ప్రెసిడెంట్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం పట్ల విద్యార్థులకు, కాలనీ సభ్యులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ అన్నారు. స్వచ్ఛతలో మౌలాలీ డివిజన్ ప్రజలు ఆదర్శం కావాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగారావు, డివిజన్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్, జహంగీర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత


### డిసిసి ప్రధాన కార్యదర్శి పొట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి



**నారాయణఖేడ్, ఆగష్టు 9 (నిఘా న్యూస్):** సీఎంఆర్ ఎఫ్ చెక్కును డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా నాగలిగిద్ద మండలం వలూరు గ్రామానికి చెందిన జానారెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పండరినాథ్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి పాల్గొన్నారు.

## కళాకారుల నృత్యాల మధ్య.. ఫలహార బండి ఊరేగింపు

### ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బోనాల ఉత్సవం



**ఉప్పల్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు ఘనంగా జరిగింది. మహంకాళి బోనాలను పురస్కరించుకొని గురువారం రాత్రి ఉప్పల్ లో జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.విజయవాడ నుండి వచ్చిన కళాకారులు పలు దేవతా మూర్తుల వేషాధారణతో చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇదే కాకుండా కాశీ నుండి వచ్చిన అఘోరాలతో ప్రత్యేక సందడి నెలకొంది.ఫలహారం బండి ఊరేగింపు, దేవతామూర్తుల వేషాధారణతో కళాకారుల ప్రదర్శనలతో ఉప్పల్ లోని వీధులు, ప్రధాన రహదారులపై సందడి వాతావరణం ఏర్పడింది.

# బుద్ధదేవ్ మృతి.. వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు

### సీపీఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్ర శేఖర్, సీపీఐ నేత నాగసుబ్బారెడ్డి



**కడప, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** పశ్చిమ బెంగాల్ రాష్ట్ర అభివృద్ధికి, అభ్యుదయ ఉద్యమాలకు పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్ర శేఖర్, సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగసుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కడప నగరంలోని సీపీఎం కార్యాలయంలో బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య దేశానికి బెంగాల్ రాష్ట్రానికి ఎన్నో సేవలందించారని వారన్నారు. 1944 మార్చి 1వ తేదీన ఉత్తర కోల్కతా లోని బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో బుద్ధదేవ్ జన్మించారన్నారు. శైలేంద్ర సర్కార్ విద్యాలయలో విద్యనభ్యసించి, కోల్కతా ప్రెసిడెన్సీ కళాశాలలో బెంగాలీ సాహిత్యాన్ని అధ్యయనం చేశారన్నారు. బెంగాలీ (ఆనర్స్) లో బిఏ డిగ్రీ పొందారన్నారు. డమ్ డమ్ లోని ఆదర్శ్ షంకా విద్యా మందిర్ లో కొంతకాలం ఉపాధ్యాయుడిగా చేశారన్నారు. అనంతరం 1966లో రాజకీయాలకు పూర్తిగా అంకితమై సిపిఐ (ఎం)లో చేరారన్నారు. బుద్ధదేవ్ నాయకత్వ లక్షణాలను గుర్తించిన నేత ప్రమోద్ దాస్గుప్తా. బెంగాల్లో బిమన్ బోస్, అనిల్ బిశ్వాస్, సుబాష్ చక్రవర్తి, శ్యామల్ చక్రవర్తి వంటి నేతలతో పాటు బుద్ధదేవ్ కూడా ఆయన రాజకీయ గురువుగా వ్యవహరించారన్నారు. 1968 జూన్లో డివైఎఫ్ఐ బెంగాల్ రాష్ట్ర కార్యదర్శిగా, 1971లో సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడుగా, 1982లో పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడిగా పనిచేశారన్నారు. 1984లో కేంద్ర కమిటీకి శాశ్వత ఆహ్వానితుడిగా నియమితులయ్యారు. 1986లో కేంద్ర కమిటీ సభ్యుడిగా, 2000వ సంవత్సరంలో పొలిట్బ్యూరో సభ్యుడిగా పనిచేశారన్నారు. 1977లో తొలిసారి కొస్సిపూర్ నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికయ్యారన్నారు. 33 సంవత్సరాల వయసులో, జ్యోతిబసు నేతృత్వంలో ఏర్పడిన తొలి వామపక్ష ప్రభుత్వంలో సమాచార, ప్రజా సంబంధాల శాఖ మంత్రిగా పనిచేశారన్నారు. 1982 ఎన్నికలలో ఓటమి పాలైన బుద్ధదేవ్, 1987లో జాదవ్ పూర్ నియోజకవర్గం నుండి గెలుపొంది తిరిగి సమాచార, సాంస్కృతిక శాఖ మంత్రిగా రాష్ట్ర క్యాబినెట్ లో చేరారన్నారు. 1993లో మంత్రి పదవికి రాజీనామా చేశారు. 1996లో హెూం మంత్రిత్వ శాఖ బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత మూడు సంవత్సరాలకే ఉప ముఖ్యమంత్రి అయ్యారన్నారు. 2000 నుండి 2011 వరకూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి ఏడవ ముఖ్యమంత్రిగా బుద్ధదేవ్ సేవలందించారన్నారు. 2000 సంవత్సరం నవంబరులో జ్యోతిబసు స్థానంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 2001 ఎన్నికల్లో లెఫ్ట్ ఫ్రంట్ కు నాయకత్వం వహించి ఎన్నికల్లో ఘన విజయం సాధించి పెట్టారన్నారు. ఆయన తన హయాంలో రాష్ట్రానికి పెట్టుబడులు రప్పించేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. 2006 ఎన్నికల్లో వామపక్ష కూటమి విజయం సాధించడంతో మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పారిశ్రామికీకరణ కోసం అలుపెరుగని కృషి చేసిన బుద్ధదేవ్ కు 'బ్రాండ్ బుద్ధ' అనే పేరు వచ్చింది. వయోభారం కారణంగా బుద్ధదేవ్ 2015లో సిపిఐ (ఎం) పొలిట్బ్యూరో నుండి, కేంద్ర కమిటీ నుండి తప్పుకున్నారు. ఆ తర్వాత మూడు సంవత్సరాలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యత్వాన్ని వదులుకున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యం కారణంగా ఆయన ప్రజల్లోకి రావడం లేదు. దక్షిణ కోల్కతాలోని పామ్ అవెన్యూలో రెండు గదుల ప్రభుత్వ ప్లాటులోనే కాలం గడిపారు. ఇలాంటి నేత మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు రామమోహన్ దస్తగిరి రెడ్డి,కా శ్రీనివాసుల రెడ్డి అన్వేష్ చంద్రారెడ్డి, నారాయణ రెడ్డి శ్రీనివాసుల రెడ్డి గోపాల కృష్ణయ రంగారెడ్డి చిన్న సిద్దయ్య మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసి దినోత్సవం

### హాజరైన శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి






**రాజమండ్రి, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** ప్రాచీన చరిత్రకు నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచే జీవన శైలి ఆదివాసుల సొంతం. ప్రకృతి మాత బిడ్డలైన గిరిపుత్రులకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ తూర్పు గోదావరి జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలలో భాగంగా రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ నుండి కంబాల చెరువు వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి. అనంతరం ఆదివాసీ సాంప్రదాయ నృత్యం చేస్తున్న విద్యార్థులతో కలిసి నృత్యం చేసి అందరినీ ఆశ్చర్యపరిచి విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపిన బత్తుల బలరామకృష్ణ. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ నాయకులు, సంబంధిత జిల్లా అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బత్తలూరులో ముగిసిన తితిదే ప్రవచనాలు



**ఆళ్లగడ్డ, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** గోమాతతో సకలైశ్వర్యాలు సిద్ధిస్తాయని, అటువంటి గోమాతను సంరక్షణకు అందరూ కృషి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ మండలం, బత్తలూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. నాలుగు రోజులుగా గీతా ప్రచారకులు యం.మద్దయ్య స్వామి శ్రీమద్రామాయణం, మహాభారతం భగవద్గీతలపై చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పల్లె చిన్న వెంకట సుబ్బారెడ్డి, భజన మండలి సభ్యులు బచ్చు పుల్లారెడ్డి, ఇరిగెల రవీంద్రారెడ్డి, అంబటి రామచంద్రా రెడ్డి, మాడిగం వెంకట సుబ్బారెడ్డి, ఇరిగెల ప్రసాద్ రెడ్డి, పి.నాగశంకర్, బి.మహేశ్వర రెడ్డి, బచ్చు సావిత్రమ్మ, సుజాతమ్మ, లక్ష్మీదేవి, జయమ్మతో పాటు గ్రామ భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఇస్లాంపూర్ లో మొక్కలు నాటిన కలెక్టర్



**తూప్రాన్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమానికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు పాల్గొన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండల్ ఇస్లాంపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛధన పచ్చదన కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మొక్కల నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 34 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించాలని పేర్కొన్నారు. ప్రతి యువకుడు తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి నాటిన మొక్కలు వదిలి పెట్టకుండా వాటిని బాధ్యతా యుతంగా పరిరక్షించి పెంపొందించా లని తెలియజేస్తూ తమ ఇండ్లను ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకుంటారో పరిసరాలను అదేవిధంగా ఉంచుకోవాలని లేనిపక్షంలో ఈగలు దోమలు కీటకాలు వాలి విపరీతమైన అరోగాలు వ్యాపించి అవకాశాలు మెండుగా ఉంటాయని వీటిని ఎవరు నిర్లక్ష్య పరచకూడదని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు, డిఎఫ్ఓ జోజి, డిసిఓ రాధా కిషన్, సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవో జయచంద్ర రెడ్డి, ఎమ్మార్వో విజయలక్ష్మి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్, వివిధ శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేశారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు




**అన్నపురెడ్డి పల్లి, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** అన్నపురెడ్డిపల్లి తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్ గ్రేడ్ జూనియర్ కాలేజ్ పాఠశాల నందు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. క్యాంపు నందు పిల్లలకు దగ్గు జలుబు జ్వరము, ఒళ్ళు నొప్పులు సాధారణ బలహీనత లకు చికిత్స చేయడం జరిగినది ఇతర చిన్న చిన్న వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగింది. జ్వరం ఉన్నవారికి రక్త పరిశీలన సేకరించి మందులు ఇవ్వడం పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత అలాగే సీజనల్ వ్యాధుల పై ఆరోగ్య విద్య బోధన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ రాంప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ చైతన్య సోనియా ఎం.ఎల్.హెచ్.పి, కోటేశ్వరరావు మమత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్జీఆర్ఐ లో మొక్కలు నాటిన కార్పొరేటర్



**చిలుకా నగర్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్లోని ఎన్ జి ఆర్ ఐ ప్రధాన కార్యాలయంలో 5 వ రోజు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత, ఎన్ జి ఆర్ ఐ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ కుమార్ తో కలిసి ప్రధాన కార్యాలయంలో సుమారు 100 మొక్కలు నాటడం జరిగింది.అనంతరం డా. ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్ జి ఆర్ ఐ లో డైరెక్టర్ డా. ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం 100 మొక్కలు నాటడం జరిగిందని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటాలని నాటిన ప్రతి మొక్కలను ఖచ్చితంగా పెరిగే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పర్యావరణాన్ని మనం కాపాడితే పర్యావరణం మనల్ని కాపాడుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో సి ఓ ఏ శాస్త్రి డివిఎస్, టెక్నికల్ ఆఫీసర్ తిరుపతి, చీఫ్ సైంటిస్ట్ హెచ్ వి ఎస్ సత్యనారాయణ, నాగేష్ హార్టికల్చర్ విభాగం ఏ.ఈ. నరసింహారావు, హార్టికల్చర్ అసిస్టెంట్ సుష్మా, నర్సింగరావు, బాలు ఎన్జీఆర్ఐ సిబ్బంది పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.



గోల్నాక లాల్ బాగ్ వీరన్న గుట్ట మహా శివాలయంలో నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవింద్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి భీమనబోయిన నర్సింగ్ రావు యాదవ్, అనిత యాదవ్ దంపతులు నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుయ్యా హేమలత, సెట్ల అపర్ణ, సెట్ల గాయత్రి, సామల రేణుక కుయ్యా అరుణ్ దాస్ బొమ్మరాజు ఈశ్వర్ రావు, జిట్ట కృష్ణ, సెట్ల శివ, బద్దుల చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.
*-గోల్నాక, ఆగస్ట్ 9 (నిఘా న్యూస్):*

## అంబర్ పేటలో ముగిసిన స్వచ్ఛ ధనం-పచ్ఛదనం



**అంబర్ పేట్, ఆగస్ట్ 9(నిఘా న్యూస్):** అంబర్ పేట నియోజకవర్గంలో ఈనెల 5వ తేదీన ప్రారంభమైన స్వచ్ఛ ధనం-పచ్ఛదనం కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఆఖరి రోజు అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్స్ లో జరిగిన స్వచ్ఛతనం పచ్ఛదనం ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్పొరేటర్ లు పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రౌండ్ ఆవరణలో మొక్కలను నాటి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంసి మారుతి దివాకర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత,ప్రత్యేక అధికారి షేక్ లాల్, యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ రజిత, ఎంట్రమాలజీ డిపార్ట్మెంట్ అంబిక, వివిధ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణ పై అవగాహన



**పహాడీషరీఫ్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** సీజనల్ వ్యాధులు రాకుండా కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలని కౌన్సిలర్లు పల్లపు శంకర్ శ్రీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోనెందుకు మునిసిపాలిటి పరిదిలో చేపట్టిన స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటి ఆవరణంలో నీటి నిలిచిన ప్రాంతాలను క్లీన్ చేయించారు. పాత టైర్లలో, పూలకు పడేసిన కూలర్లలో కొబ్బరి చిప్పలలో డ్రమ్ములలో, పూల కుండీలలో ఉన్న నీటిని తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి నిలువ ఉన్న వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సీజన్ లు వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తాగునీటి బిందెలపై, నీటి లో ఉన్న డ్రమ్ములపై, ప్లాస్టిక్ బకెట్లపై తప్పనిసరిగా మూతలు పెట్టాలన్నారు. చెత్తను కవర్లలో మూటకట్టి రోడ్లపై ఇష్టరాజ్యంగా పడేయంతో వాటితో దోమలు విపరీతంగా పెరుగుతాయి అన్నారు. అవి కుట్టడం వల్ల మనకు డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. కాబట్టి ప్రజలందరూ ఆలోచన చేసి చెత్తను మునిసిపల్ అధికారులు కేటాయించిన స్థలంలో మాత్రమే వేయాలన్నారు. లేకపోతే ఇంటి ముందుకు వచ్చే ఆటోలో వేస్తే బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ మేనేజర్ జ్యోతి రెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ బుడుమాల కుమార్, రిసోర్స్ పర్సన్స్, అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలతో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా అభియాన్ ర్యాలీ

### కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** తెలంగాణ బిజెపి రాష్ట్ర పార్టీ శాఖ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో బి.ఎన్.రెడ్డి ఆటో స్టాండ్ చౌరస్తా నుండి వనస్థలిపురం రైతు బజార్ వరకు నిర్వహించిన 75 మీటర్ల జాతీయ జండా తీరంగ యాత్ర, హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.

# పోతుగల్ గ్రామంలో స్వచ్ఛదనం-పచ్ఛదనం



**ముస్తాబాద్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి పరిశుభ్రత పై కార్యదర్శి నరేందర్ ఆధ్వర్యంలోఅవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమాన్ని ఐదు రోజుల పాటు నిర్వహించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వారంలో రెండు రోజులు డ్రై డే గా పాటించాలని,ఇంట్లోని పాత టైర్లు,కొబ్బరి చిప్పలు,నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుతామో అదే విధంగా మన పరిసరాలను గ్రామాన్ని కూడా పరిశుభ్రంగా ఉండడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, చిన్నతనం నుంచే స్వచ్ఛదనం-పచ్ఛదనంపై పిల్లలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. మనం వీలైనంత ఎక్కువ మొక్కలు నాటడం వల్ల మనకు అంత మంచి జరుగుతుందని అందుకే మొక్కలు నాటడం జరిగిందని కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రేఖ ఆశవర్కర్లు మాధవి, కల్పన,లావణ్య,వీవోలు వరలక్ష్మి, త్రివేణి,ఊర్మిళ, సరిత, సుధారాణి,అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మి, రాజనర్సమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం పై దాడి హేయమైన చర్య



**గోకవరం, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** జగ్గంపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జోనల్ ఇంచార్జ్ గుల్లా ఏడుకొండలు, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జోనల్ ఇంచార్జ్ జాన్ వెస్లీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కరువైందని నిరసన తెలిపారు. విజయవాడలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ శిలాఫలకంపై ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేరును గత రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తొగలించటంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గుల్లా ఏడుకొండలు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్రంలో రక్షణ లేదని ఆరోపించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఇక్కడ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పాలకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను రక్షించే ఉద్దేశం ప్రభుత్వానికి లేనట్లు కనిపిస్తుందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు, గుడాల శాంతి ప్రసాద్, బోద విజయ్ కుమార్, వడ్లపాటి జయబాబు, వీధి శ్రీను, వల్లూరి సత్యానందం, సిబాస్టియన్ రాజు, సాజె నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ పార్కులో మొక్కలు నాటిన కార్పొరేటర్ రావుల



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్ పరిధిలోని ఆక్సిజన్ పార్కులో స్వచ్ఛతనం పచ్చదనం వన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ జిహెచ్ఎంసి వారితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటిన బిజెపి నాయకులు 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ డివిజన్ బీజేవైఎం ఉపాధ్యక్షులు లక్ష్మణ్ బక్కని పాండు ముదిరాజ్ జిహెచ్ఎంసి ఆర్పిలు మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



**అంబర్ పేట్, ఆగస్ట్ 9 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ సిపిఎల్ రోడ్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ నాగదేవత దేవాలయంలో భక్తులు నాగుల పంచమి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. దేవాలయ ప్రాంగణంలోని పాముల పుట్టలో మహిళలు పాలు పోసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు రాజన్ బాబు ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ, నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజాధి కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ నాగదేవత దేవాలయ కమిటీ సభ్యులు శోభ రాణి, రజిత, లలిత, సుజాతమ్మ, మాలతి, మంజుల,, జై హింద్ అన్న,తూర్పు రామచందర్ముదిరాజ్, అంకిరెడ్డి, రామకృష్ణారెడ్డి, సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాటిన మొక్కలను కాపాడాలి

### జిల్లా కాంగ్రెస్ నేత పట్లోళ్ల సుధాకర్ రెడ్డి



**నిజాంపేట్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం ప్రతి ఒక్కరూ ఒక మొక్కనాటి పర్యావరణాన్ని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మొక్కలు నాటి నీళ్లు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ రమేష్ చౌహన్ మాజీ ఎంపిటిసి సబితా రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాధాకృష్ణ, పీహెచ్ సి వైద్య అధికారి ఇందిరా రాణి, పంచాయతీ సెక్రటరీ లక్ష్మణ్ వైస్ చైర్మన్ మధిర రవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చరణ్ జాల శంకర్ నారాయణరెడ్డి వారిష్ దొర జాల దుర్గయ్య ముషీకిన్ దొర పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ రింగ్ రోడ్ లో సీఐటీయు నిరసన



**ఉప్పల్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** క్విట్ ఇండియా డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను నిరసిస్తూ ఉప్పల్ సిఐటియు ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె.వెంకన్న, మేడ్చల్ జిల్లా మహిళా సంఘం కార్యదర్శి ఎం వినోద తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు భీష్మాచారి, జె. ఉపేందర్, ఏ. వెంకటేష్, ఎస్. రవి, ఎల్లయ్య, మురళి, కే. ఊర్మిళ, ఎన్.పద్మ, జె.సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీలో బైక్ దొంగల హల్చల్



**ఉప్పల్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి బైక్ దొంగలు మూడు బైకులు ఎత్తుకెళ్లారు. అపార్ట్మెంట్ వాసుల కథనం ప్రకారం.. ఉప్పల్ శ్రీనగర్ కాలనీలో దొంగలు హల్చల్ చేశారు. సాయి బృందావన్ అపార్ట్మెంట్ లోకి చొరబడి మూడు బైకులు ఎత్తుకుపోయారు. అర్ధరాత్రి ముసుగులు ధరించి దొంగతనానికి పాల్పడ్డారు. చోరీ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. కేసు నమోదు చేసి ఉప్పల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మొక్కలు నాటిన కార్పొరేటర్ శ్రీవాణి



**రామంతాపూర్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రామంతాపూర్ డివిజన్లోని ఇంద్ర నగర్ కాలనీ, శేఖర్ బస్తీ లో సంబంధిత అధికారులతో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి శుక్రవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి పాదయాత్ర చేశారు. కాలనీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి డిమార్ట్ లైన్ లో మొక్కలు నాటారు. ఇంటి ఇంటికి తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకొని వెంటనే సమస్యల పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శానిటేషన్ డి.ఈ. చందన,జిహెచ్ఎంసి డీ.ఈ.నాగమణి, హార్టికల్చర్ డీ.ఈ.నరసింహ రెడ్డి,మేనేజర్ రవీందర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# డబుల్ ఇన్ లకు విద్యుత్ మీటర్లు ఇవ్వండి

### మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై సమీక్ష చేసారు. నెరెడ్ మెట్ డివిజన్ పరిధిలోని సిబిఎన్ కాలనీలో 2005 లో మొత్తం నాలుగు వందల ఎనభై ఇండ్లు మంజూరు అయినప్పటికి, కేవలం 270 ఇండ్లను మాత్రమే అధికారిక విచారణ చేసి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. కానీ ఇప్పటివరకు వాటికి కరెంట్ మీటర్లు ఇవ్వకపోవడంపై ఎమ్మెల్యే అధికారులను ఈ సందర్భంగా వివరణ అడిగారు. సరైన పత్రాలతో దరఖాస్తు చేసుకుంటే లబ్ధిదారులకు వెంటనే కరెంట్ మీటర్లు ఇచ్చేందుకు అధికారులు ఒప్పుకున్నారు. అదే విధంగా మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహ కల్ప, కౌకూరులోని భరత్ నగర్ వాంబే పథకం క్రింద నిర్మించిన ఇండ్లకు కూడా వాటర్ కనెక్షన్లు, కరెంట్ మీటర్లు ఇవ్వాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అశోక్, ముత్తయ్య, ఏడిఈ శ్రీనివాస్ రెడ్డి, ఎఆర్ ఆండ్ బి.ప్రవీణ్,అల్వాల్ ఎమ్ఆర్ఓ రాములు, డిప్యూటీ ఎమ్ఆర్ఓ అనంత లక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురామ్ రెడ్డి, దోలి రమేష్, ఉపేందర్ రెడ్డి డిల్లీ పరమేశ్, వెంకటేష్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి ప్రసాద్, సాయి గౌడ్, సందీప్ రెడ్డి సతీష్ తదితరులున్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**మల్కాజిగిరి, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకల సందర్భంగా మల్కాజిగిరి సీనియర్ నాయకులు కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ పార్క్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్క్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జీవిఎన్ సతిష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు జీడీ చరణ్ జిత్ గౌడ్, సంతోష్ రాందాస్, డివిజన్ అధ్యక్షులు జీడీ సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్, వినోద్ యాదవ్,పంజా శ్రీనివాస్ యాదవ్, వైనాల ప్రవీణ్, ఫరీద్ సయ్యద్ మబ్బు, కొండ గౌడ్, నాగేష్ గౌడ్, నరేందర్ గౌడ్, సత్యమూర్తి, బ్రమ్మయ్య, శోభ, ప్రభవతి, సుజాత, సిరిగిరి రాజు,రఘు యాదవ్,మోహన్ రెడ్డి సందీప్ గౌడ్, సనాది శంకర్, సురేష్ సింగ్, గోపాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## గౌరిదేవిపేటలో గ్రామ సభ..

# రహదారి ఉన్నా వరద సాయం అందలేదని గ్రామస్తుల ఆందోళన



**ఎటపాక, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** ఎటపాక మండలం గౌరిదేవిపేట గ్రామ సచివాలయంలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి సరియం రాజులు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెలలో కురిసిన భారీ వర్షాలు, గోదావరి వరదల ఉధృతికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, గ్రామాన్ని గోదావరి వరద చుట్టూ ముట్టిందని బయటికి వెళ్లే పరిస్థితి లేక నానా అవస్థలు పడ్డామని, అయినప్పటికీ వరద సాయం అందించలేదని వరద బాధితులు వాపోయారు. గోదావరి వరద తగ్గిన తర్వాత గ్రామానికి వచ్చిన అధికారులు మా గ్రామానికి దారి ఉందని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి వరద ఇళ్లను తాకిందని, పనులు లేక ఇంటికి పరిమిత మయ్యామని విన్నవించారు. వరద సాయం అందించాలని కోరారు. అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. గ్రామంలోని ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సచివాలయం సిబ్బందికి సూచించారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారిణి డాక్టర్.సక్కుబాయి



**సీతాఫల్ మండి, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటామని సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారిణి డాక్టర్ సక్కుబాయి వెల్లడించారు. సీతఫలమండి పరిధిలోని కుట్టి వెల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎన్. ప్రత్యూష ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రజా భవన్ కార్యాలయ ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ హేమ వైద్య శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. ప్రత్యూష మాట్లాడుతూ సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారిణి డాక్టర్ సక్కుబాయి, జిహెచ్ఎంసి ఉన్నతాధికారుల ఆదేశానుసారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పర్యవేక్షణలో భాగంగా ప్రజా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ సక్కుబాయి వైద్య శిబిరానికి పర్యటించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్య శిబిరంలో వచ్చిన ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు ప్రజలు తదితర రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగిందని వివరించారు.

# అన్నపురెడ్డి పల్లెలో ఆదివాసి దినోత్సవం




**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమాన్ని అన్నపురెడ్డిపల్లి మండల జేఏసీ కమిటీ మడివి నాగేంద్రబాబు, కుంజా వెంకట్ దొర, సవలం కృష్ణ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథిగా టీఎస్ సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ చిచ్చడి రాధాకృష్ణమూర్తి హాజరై ప్రపంచ ఆదివాసి దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం కొమరం భీమ్ చిత్రపటానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడానికి గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దృష్టి సారించి ఆదివాసీల హక్కులను, పేదరికం, వివక్ష, ఆరోగ్య, సంరక్షణ, విద్య, సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షణ కోసం ఐక్యరాజ్య సమితి 1994లో ఆమోదించడం జరిగిందన్నారు. అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9 న ఒక పండగల రోజుగా జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. అనంతరం మండల జేఏసీ నాయకులు మాట్లాడుతూ కొమరం భీమ్, బిర్సా ముండా లాంటి ఎందరో మహానుభావులు ఆదివాసి హక్కులపై పోరాటం చేసి ప్రాణాలర్పించారు. వారి పోరాటల ఫలితమే ఈ ఆదివాసి దినోత్సవం. మన హక్కులను మనం కాపాడుతూ, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉమ్మడిగా దృష్టి సారించాలని,ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దారా బోయిన రమేష్, అగ్గి రవి, మడివి నాగేంద్రబాబు, కుంజా వెంకట్ దొర, సవలం కృష్ణ మోడియం నరేష్, మహేష్, సున్నం కృష్ణ, కొండ్రు రత్నం బాబు, సోయం రమేష్, కొండ్రు నాగేంద్రబాబు, సున్నం చిరంజీవి, సున్నం వెంకటేష్, కలం వెంకటేశ్వర్లు, కొమరం నాగేశ్వరరావు, చల్లా పుల్లయ్య మలకం వెంకటేశ్వర్లు, రాజేందర్, అన్నపురెడ్డిపల్లి మండలం జేఏసీ యువ నాయకులు, ఆదివాసి మిత్రులు ,దళిత సంఘాల నాయకులు, హమాలీ సంఘం తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటిన ఎమ్మెల్యే కాలేరు



**హిమాయత్ నగర్, ఆగస్ట్ 9 (నిఘా న్యూస్):** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హిమాయత్ నగర్ మండల కార్యాలయంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు వై.అమృత, ఉమా రమేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంధ్యారాణి, జిహెచ్ఎంసి డిఎంసి మారుతి దివాకర్, మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్.హేమలత అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ రాజ్ కుమార్ ఏఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## యానాది సంఘం ఆధ్వర్యంలో.. ప్రపంచ ఆదివాసి దినోత్సవం




**అన్నమయ్య జిల్లా/మదనపల్లి, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం (ఏపీజీవైఎస్ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తరువాత, అంబేద్కర్ సర్కిల్ నుండి మల్లికార్జున థియేటర్ సర్కిల్ మీదుగా ఎన్.జి.ఓ హోం వరకు ర్యాలి జరిగింది. అనంతరం స్థానిక ఎన్.జి.ఓ హోం లో ఏ.పీ.జీ.వై.ఎస్.ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి ఏపీజేవైఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారి టేకుమంద రెడ్డప్ప, పీలేరు నియోజకవర్గం నాయకులు కిల్లా విజయకుమార్, రాజేష్, సంఘ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణమ్మ, మండల అధ్యక్షులు స్టూడియో మధు నందలూరు కొండయ్య వెంకటేష్, జలకం శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కురుమలకు అండగా బోడుప్పల్ మేయర్

### మేయర్, డీప్యూటి మేయర్ ను కలిసిన పిర్జాదిగూడ కురుమ సంఘం నేతలు





**బోడుప్పల్, ఆగస్ట్ 9 (నిఘా న్యూస్):** కురుమలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. శుక్రవారం బోడుప్పల్ నగర మేయర్,మేయర్ డిప్యూటీ మేయర్ లను వారి నివాసంలో పీర్జాదిగూడ కురుమ సంఘం నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సంధర్భంగా ఫీర్జాదిగూడ కార్పొరేషన్ లో నిర్మాణంలో ఉన్న శ్రీ బీరప్ప దేవాలయం కోసం నిధులు ఇచ్చేందుకు సహకారం అందించాలని కోరారు. దీనికి వారు సానుకూలత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు,ఈస్ట్ బోడుప్పల్ కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప కురుమ,మేడిపల్లి మండల కురుమ సంఘం గౌరవాధ్యక్షుడు, మరాటి మల్లేష్ కురుమ,ఫీర్జాదిగూడ కురుమ సంఘమ నాయకులు జోగు సోమయ్య కురుమ, మద్దూరి యాదగిరి కురుమ, నోముల శ్రీనివాస్ కురుమ,దేవునూరి గోవింద్ కురుమ,గుంటి సాగర్ కురుమ, మద్దూరి రాజు కురుమ,కృష్ణ మూర్తి కురుమ తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా డే సందర్భంగా విద్యార్థుల ర్యాలీ




**నారాయణగూడ, ఆగస్ట్ 9 (నిఘా న్యూస్):** దేశంలో బ్రిటిష్ పాలనను అంతమొందించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన ఉద్యమం క్విట్ఇండియా అని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ జిఈటి కోఆర్డినేటర్ 320 బి లయన్ డాక్టర్ సర్దార్ హర్ బిందర్ సింగ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాచిగూడ నుండి వై.యం.సి.ఏ మాడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాల వరకు విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.విజితా రెడ్డి, తెలంగాణ భారత స్కౌట్ సైడ్ గైడ్స్ కార్యదర్శి సిజె అరుణ్ కుమార్, టీ.దుర్గామాల తదితరులు పాల్గొని ప్రసంగించారు.




రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, ఎంపీఓ,పంచాయతీ కార్యదర్శి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.
*-ముస్తాబాద్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):*

## కేటీఆర్ సేన మండల అధ్యక్షునిగా వంగూరి దిలీప్



**ముస్తాబాద్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల నాయకుడు గున్నాల రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్ సేన మండల అధ్యక్షునిగా నియమితులైన వంగూరి దిలీప్ ను సన్మానించారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి ముఖ్య అతిథులుగా హాజరై దిలీప్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చికోడ్ గ్రామశాఖ అధ్యక్షుడు బనుక నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు కొప్పు లక్ష్మణ్, యండి.జహంగీర్, ముస్తాబాద్ పట్టణ యూత్ అధ్యక్షుడు యాదగిరి, గ్రామ యూత్ అధ్యక్షులు పిట్ల ఎల్లం, గున్నాల గణేష్ గౌడ్, ఆశ సురేష్, యూత్ నాయకులు నరేష్, షరీఫ్,కిట్టు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో తీరిన త్రాగునీటి కష్టాలు

### ప్రధానోపాధ్యాయులు ఎం.డి.షరీఫ్



**తాండూరు, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో గత కొన్ని నెలలుగా విద్యార్థులకు త్రాగునీటి కష్టాలు ఉండేవని ప్రధానోపాధ్యాయులు ఎం.డి.షరీఫ్ వెల్లడించారు. అయితే ఈ విషయమై స్థానిక ఉపాధ్యాయులైన బి.నాగరాజ్, రవి సుగంధి స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులైన వెంకటేష్ మహారాజ్ దృష్టికి తీసుకు వెళ్లగా వెంకటేష్ మహారాజ్ సమస్యను అర్థం చేసుకొని శాసనసభ్యులు బి.మనోహర్ రెడ్డికి పాఠశాలలో నెలకొన్న నీటి సమస్య గురించి తెలుపగా ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి స్పందించి బోరు వేయించారు. దీంతో పాఠశాలలో నెలకొన్న నీటి సమస్య తీరిందని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు మునీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మస్తాన్, రాజేశ్వర్, శ్రీనివాస్, సాయిలు గౌడ్, పవన్ ఖాలీద్, చందర్ రాము నాయక్, ఉన్నారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి కుమార్తె వివాహం అంశాపూర్ పి పి ఆర్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు టిపిసిసి ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.
*-పీర్జాదిగూడ ఆగస్టు 9 (నిఘా న్యూస్):*

## తూప్రాన్ లో నాగుల పంచమి వేడుకలు



**తూప్రాన్, ఆగస్టు 9 నిఘా న్యూస్):** తూప్రాన్ ఉమ్మడి మండలంలో శుక్రవారం నాగుల పంచమి పర్వదినాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఇండ్లను శుద్ధిచేసి, ఉపవాస దీక్షలు చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆవు పాలు, పరమాన్నం, జొన్న పేలాలు మొదలగు నైవేద్యాలతో మహిళలు పాముల పుట్ట దగ్గరకు వెళ్లి పుట్టలో పాలు పోసి నాగదేవతను పూజించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తూప్రాన్, మనోహరబాద్ మండలాల్లోని పలు ప్రధాన ఆలయాలు ప్రజలతో సందడిగా కనిపించాయి. మహిళలు రోజంతా పూజలు, ఆధ్యాత్మిక చింతనతో గడిపారు. తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ లో గ్రామంలో రామప్ప గుడి సమీపంలో ఉన్న నాగ దేవతల విగ్రహాలకు గ్రామస్తులతో విశేష పూజలు జరిగాయి. ప్రజలు పాలతో విగ్రహాలను అభిషేకించారు. తూప్రాన్ పట్టణంలో పోచమ్మ , నాగ దేవత ఆలయాల్లో మహిళలతో కిటకిట లాడాయి. నాగ దేవతను పాలు, నైవేద్యాలు, పంచామృతాలు కొబ్బరి కాయలు, పసుపు కుంకుమలతో ఘనంగా కొలిచారు.

### దళిత మహిళపై థర్డ్ డిగ్రీ..

# డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ను విధుల నుండి తొలగించాలి

**ఎల్బీనగర్, ఆగస్ట్ 9 (నిఘా న్యూస్):** దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డిని విధుల నుండి వెంటనే తొలగించాలని ఇబ్రహీంపట్నం బిఎస్ పి అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్ డిమాండ్ చేశారు. బిఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు ఇచ్చిన ఆదేశాల మేరకు షాద్ నగర్ లో దళిత మహిళ సునీతపై థర్డ్ డిగ్రీ జరిపిన దాడికి నిరసనగా బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్వర్యంలో శుక్రవారం ఎల్బీనగర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ మాట్లాడుతూ షాద్ నగర్ పట్టణంలో ఒక దళిత సామాజిక వర్గపు మహిళ సునీతపై థర్డ్ డిగ్రీ దాడి అమానవీయం అని సభ్యసమాజం సిగ్గుపడేలా వివస్త్రను చేసి భర్త, కొడుకు ఎదుట బట్టలు విప్పి లాగు తొడిగి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డిని వెంటనే విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఇంత దారుణం జరిగినా ప్రభుత్వం స్పందించక పోవడం, అధికారిపై చర్యలు తీసుకోకపోవడం ఇది కుల, దొర దురాహంకారి నిదర్శనం అని బాధ వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇబ్రం శేఖర్ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఒక దళిత మహిళ పై పోలీస్ లాకప్ లో దాడి అనేది నిరంకుశ కుల వాదానికి నిదర్శనం అని అన్నారు. అగ్రవర్ణాల స్త్రీలపై దాడి జరిగితే ప్రభుత్వం, అధికారులు ఇదే విధంగా స్పందిస్తారా అని ప్రశ్నించారు. ప్రజాసంఘాలు (ఎస్సీ, ఎస్టీ)ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇప్పటికీ నోరు విప్పక పోవడం సిగ్గు చేటు. ఈ సంఘటనపై కనీసం ఉప ముఖ్యమంత్రి, స్పీకర్ స్పందించక పోవడం



హేయమైన చర్య అని అన్నారు. ఈ విషయంలో సరైన న్యాయం చేయకపోతే వెంటనే డీజీపీ, దళిత ఎమ్మెల్యేలు, ఎంపీల ఇళ్ళను కార్యలయాలను ముట్టడి చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వొకేట్ నిషాని రామచంద్రం, గుండెల ధర్మేందర్, రాష్ట్ర కార్యదర్శులు గ్యార జగన్ దయాకరన్ మౌర్య, జిల్లా అధ్యక్షులు పానుగంటి ప్రవీణ్, జిల్లా ఇన్చార్జ్ పల్లాటి రాములు, జిల్లా మహిళా కన్వీనర్ కంబాల పల్లి శాంత, మండల అధ్యక్షులు చిత్రం కృష్ణ, మచ్చ మహేందర్ పల్లాటి రాజు, మున్సిపాలిటీల అధ్యక్షులు బంగారిగల్ల మహేందర్ పాల్గొన్నారు.

# శివ పంచాక్షరీ జప యజ్ఞం.. ముస్తాబైన కంగ్టి సిద్దేశ్వర ఆలయం

**కంగ్టి, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా కంగ్టిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం, మినీ కాశీగా పేరొందిన కంగ్టి సిదేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం (ఆగస్ట్ 12) ఒక రోజు జరిగే శివ పంచాక్షరీ జప యజ్ఞం కార్యక్రమానికి ఘనంగా ముస్తాబైంది. ఈ ఉత్సాహంలో భాగంగా ఫసల్ వాది శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని కార్యక్రమ నిర్వాహకులు దారం సౌమ్య సంజయ్ కుమార్ తెలిపారు. శ్రావణ మాసంలో రెండో సోమవారం జరిగే శివ పంచాక్షరీ జప యజ్ఞం నిర్వహించటం కోసం ఇప్పటికే ప్రాంగణంలో జప యజ్ఞశాల సిద్ధం చేసినట్టు ఆయన తెలిపారు. సోమవారం నిర్వహించే శివ పంచాక్షరి జప యజ్ఞం వేడుకలకు ఇప్పటికే ఆలయం లోపల మామిడి, అరటి తోరణాలతో అలంకరణ చూడముచ్చటగా ఏర్పాటు చేశారు. జప యజ్ఞానికి శివ భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని అంచనా వేస్తున్నారు. అలాగే, వర్షాకాలం కావటంతో భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేలా ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున పందిళ్లను సిద్ధం చేశారు. శివ పంచాక్షరి జప యజ్ఞం సోమవారం ఉత్సవాలు ప్రారంభించి, వివిధ సంగీత రాగాలతో శివ పంచాక్షరి జపం శివనామృతం మహా హారతి తీర్థప్రసాద వితరణ తదుపరి అన్న ప్రసాద వితరణ



ఉండనున్నట్టు నిర్వాహకులు సౌమ్య సంజయ్ కుమార్ తెలిపారు. కావున భక్తులు అందరూ విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదలు స్వీకరించి ఆశీస్సులు పొందగలరని ఆయన పేర్కొన్నారు.

# తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### సబ్ డివిజన్ పర్యవేక్షణ అధికారి విద్యాసాగర్

**పాలకుర్తి, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** తపాల శాఖ అందిస్తున్న సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సబ్ డివిజన్ పర్యవేక్షణ అధికారి విద్యాసాగర్ తెలిపారు. మల్లంపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం తపాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "డాక్ చౌక్ పల్ లో భాగంగా తపాలా శాఖ ప్రవేశపెట్టిన పథకాల గురించి గ్రామ ప్రజలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాల శాఖ గ్రామ ప్రజల కోసం అందిస్తున్న చిన్న మొత్తల పొదుపు పథకాలు, సేవింగ్స్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్, టిడి అకౌంట్స్, అలాగే 10 సంవత్సరాలు లోపు అమ్మాయిల కోసం



ఎస్ ఎస్ ఏ ఖాతా ఉపయోగం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నివసిస్తున్న ప్రజల కోసం గ్రామీణ తపాలా జీవిత బీమా పథకం ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రొఫెషనల్ డిగ్రీ ఉన్నవారు తపాలా జీవిత బీమా పథకం పొందవచ్చు అని తెలిపారు. తక్కువ ప్రీమియం అధిక బోనస్ ఈ ప్రీమియం గొప్పతనం అని ఆయన పేర్కొన్నారు. ఐపిపిబి ద్వారా జనరల్ ఇన్సూరెన్స్ సంవత్సరానికి 525 ప్రీమియంతో పది లక్షల ప్రమాద బీమా రూపాయలు 795 ప్రీమియంతో 15 లక్షల బీమా పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్సీస్ బాలకృష్ణ, మల్లంపల్లి బిపిఎం తిరుపతి, ఇతర గ్రామాల బీపీఎం లు ప్రవీణ్, రాజేష్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ గోసు యాలాద్రి మృతి

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ నివాళులు

**మధిర, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** అనునిత్యం ప్రజాసేయసుకై పాటుపడి సేవలందించిన నిస్వార్థ నాయకుడు ఆదర్శ కమ్యూనిస్టు అల్లినగరం తాజా మాజీ సర్పంచ్ గోసు యాలాద్రి అని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కొనియాడారు. శుక్రవారం మండల పరిధి అల్లినగరం గ్రామంలో అనారోగ్యంతో గోసు యాలాద్రి(70)మృతి చెందారు. యాలాద్రి మృతి చెందారని తెలిసి సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు బెజవాడ రవిబాబు,సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావులు అల్లినగరం గ్రామంలో ఉంచిన గోసు యాలాద్రి పార్థివ దేహాన్ని సందర్శించి పార్థివ దేహంపై పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. అనంతరం పోటు ప్రసాద్ మాట్లాడుతూ, గ్రామంలో చిన్న పిల్లల నుండి మొదలుకొని పండు ముసలి వాళ్ళ వరకు యాలాద్రిని ప్రేమించే వారే కానీ ద్వేషించేవారు ఉండరన్నారు.ఎప్పుడు చిరునవ్వుతో అందరినీ పలకరించే వాడన్నారు.తాను విద్యార్థి సంఘ నాయకుడిగా ఉన్న సమయంలో నుండే యాలాద్రితో పరిచయం ఉందని పార్టీ నిర్వహించే ఏ కార్యక్రమానికైనా విధిగా హాజరయ్యేవాడు అన్నారు. యాలాద్రి ప్రజాసేవకై పాటుపడేవాడని ఆయన వ్యక్తిత్వాన్ని అల్లినగరం ప్రజలు గుర్తించి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని పోటు గుర్తు చేశారు. యాలాద్రి మృతి



ఆయన కుటుంబ సభ్యులకు ఇటు పార్టీకి తీరని లోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు. యాలాద్రి పార్థివ దేహాన్ని సందర్శించిన నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు,పంగ శేషగిరిరావు, అన్నవరపు సత్యనారాయణ, వేల్పుల కొండ, మీలుగు గాంధీ,ఉప సర్పంచ్ రేగండ్ల నరసింహారావు, సిపిఎం నాయకులు మాజీ సర్పంచ్ బాబురావు, తదితరులు ఉన్నారు.

# పన్నుల వసూళ్లపై దృష్టి సారించండి



## తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి, అగస్టు 9 (నిఘా న్యూస్):** పెండింగ్ లో ఉన్న ఆస్థి పన్నులు, నీటి పన్నులు వసూలు చేసి నగరపాలక సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లు, తదితర అంశాలపై కచ్చపి ఆడిటోరియంలో అడ్మిన్ సెక్రటరీలు, ఆమెనిటి సెక్రటరీ లు, శానిటరీ సెక్రటరీలు, వెల్ఫేర్ సెక్రటరీలు, ఆయా విభాగాధిపతులతో శుక్రవారం కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో ఇంటి పన్నులు, నీటి చార్జీలు, భూగర్భ మురుగు చార్జీలు, ఖాళీ జాగా పన్ను బకాయిలు ఎక్కువగా ఉన్నాయని, వీటిని సకాలంలో వసూలు చేయాలని అన్నారు. రెవెన్యూ సిబ్బందితో పాటు, అడ్మిన్, అమెనిటి సెక్రటరీలు ఒక బృందంగా ఏర్పడి ఖచ్చితంగా పన్నులు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. మొండి బకాయిలు ఉన్న వారికి రెడ్ నోటీసులు ఇచ్చి వసూలు చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నుండి ఎక్కువ పెండింగ్ ఉన్నాయని చెప్పగా వారితో మాట్లాడి కొంత కొంత ఐనా వసూళ్లు చేయాలన్నారు. పన్నులను డిజిటల్ పద్ధతిలో చెల్లించేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలిస్తున్నామని అన్నారు. పన్నులు కాలంలో చెల్లించి నగర అభివృద్ధి సహకరించాలని ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డి.ఈ.లు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, నరేంద్ర, మహేష్, శ్రావణి, రాజు, రెవెన్యూ ఆఫీసర్స్ సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, మేనేజర్ చిట్టిబాబు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సచివాలయాలను సందర్శించనున్న ఎమ్మెల్యే



**కోరుకొండ, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** నేడు రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరుకొండ మండలంలో పలు సచివాలయాలు సందర్శిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు రాజవరం, 10 గంటలకు కనుపూరు, 11 గంటలకు గాదరాడ, 12 గంటలకు నరసాపురం, మధ్యాహ్నం ఒంటి గంటకు జంబుపట్నం గ్రామ సచివాలయాలు సందర్శిస్తారని తెలిపారు.


## ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీగా నర్సయ్య



**అంబర్ పేట, ఆగస్ట్ 9 (నిఘా న్యూస్):** ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీగా జోగుల నర్సయ్య బాధ్యతలు స్వీకరించారు. 1991లో ఎస్సైగా పోలీస్ శాఖలో చేరిన నర్సయ్య అంచెలంచెలుగా ఎదిగారు. ఎస్సైగా ఆయన బంజారాహిల్స్, అంబర్ పేట, గాంధీనగర్, కాచిగూడ తదితర పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన తర్వాత నర్సయ్య మహబూబ్ నగర్ జిల్లా ఆత్మకూర్, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పంజాగుట్ట, టప్పాచపుత్ర, ఆసీఫ్ నగర్, వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ గా పనిచేశారు. 2014లో డీఎస్పీగా పదోన్నతి పొందిన ఆయన సంతోష్ నగర్ చిక్కడపల్లి, కాచిగూడ, వరంగల్ టౌన్ ఏసీపీగా విధులను నిర్వహించారు. నార్త్ జోన్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీగా పనిచేశారు. సమర్థవంతుడైన అధికారిగా పేరొందిన నర్సయ్య ఇంటలిజెన్స్ ఏసీపీగా పని చేస్తూ పదోన్నతి పై ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీగా ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## ర్యాగింగ్ లో పాల్గొని.. భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

### పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



**పెబ్బేరు, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** స్టూడెంట్స్ ను ర్యాగింగ్ పేరుతో ఇబ్బందులకు గురి చేయొద్దని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి సూచించారు. శుక్రవారం నిఘా న్యూస్ తో మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం నేరమని, స్టూడెంట్స్ సీనియర్స్, జూనియర్స్ తేడాలేకుండా కలిసి విద్యనభ్యసించాలన్నారు. ర్యాగింగ్ కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్ కోల్పోతారని హెచ్చరించారు. ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి సాయం పొందవచ్చన్నారు. అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. షీ టీం బృందాలు పాఠశాలలు కళాశాలలతో పాటు మహిళా సమైక్య గ్రూపులతో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాయని చెప్పారు. మహిళలు ఆపద సమయంలో డయల్ 100 కు ఫోన్ చేయాలని సూచించారు.

## ఆదివాసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

### ఆదివాసుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కిరణ్ రాయల్



**తిరుపతి, అగస్టు 9 (నిఘా న్యూస్):** తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఆదివాసుల విద్యార్థులు నిర్వహించిన ఆదివాసుల దినోత్సవ వేడుకలలో శుక్రవారం తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసుల చరిత్ర చాలా గొప్పదని, ఇప్పుడున్న యువతకు ఆదివాసుల గొప్పతనం గురించి తెలియాల్సి ఉందని, వెనకబడిన ఆదివాసుల విద్యార్థులకు, వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తప్పక కృషి చేస్తుందని, నా దృష్టికి వారు తీసుకువచ్చిన పలు సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తామని, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఆదివాసుల అభివృద్ధికి అండగా ఉంటుందని కిరణ్ రాయల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మనాభం, వైస్ ప్రిన్సిపాల్ శ్యామ్ మోహన్, డేవిడ్, అసోసియేషన్ అధ్యక్షుడు శివశంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం



**విశాఖపట్నం, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకుని నర్సీపట్నం గిరిజన ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఆహ్వాన పత్రిని ఆర్డీవో జయరామ్ కు సంఘ సభ్యులు అందజేశారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి అబిడ్స్ సెంటర్లో గిరిజన నృత్యాలతో భారీ ర్యాలీ నిర్వహిస్తారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# అంకిత భావమే మానవాళిని విజయానికి చేరుస్తుంది

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



**సిద్దిపేట, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** విద్యతో పాటు తమ వ్యక్తిగత పరిశుభ్రతను కూడా విద్యార్థులు నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఇతరులకు ఆదర్శనంగా పరిసరాల పరిశుభ్రతకు మనం నిలిచినప్పుడే పల్లెలు,పట్టణాల ప్రజలు ఆరోగ్య వంతంగా ఉంటారు. ఇది ఒక సామాజిక బాధ్యతగా అలవర్చుకొవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం కేంద్ర పరిధిలోని మహత్మ జ్యోతి రావు పూలే, తెలంగాణ వెనుకబడిన తరగతులు సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, డిగ్రి కళాశాలలో మైదానంలో స్వచ్ఛ దనం-పచ్చదనంలో భాగంగా వివరించారు. శుక్రవారం నాటికి స్వచ్ఛ దనం-పచ్చదనం చివరి రోజు కావడంతో విద్యార్థులతో కలసి ఉపాధ్యాయులు చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమములో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కళాశాల ఆవరణలో ఉన్న మెడిసినల్ గార్డెన్ లో ఔషాదాలకు సంబందించిన మొక్కలను గూర్చి విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు, మీరు ఎంచుకున్న సంకల్పానికి చేరువయే దిశలో ఉంటారని కలెక్టర్ వారిని అభినందించారు. అనంతరం కళాశాల మైదానంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫారెస్ట్, రెవెన్యూ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. మనం నాటిన మొక్కలకు సంరక్షణగా ఉండే బాధ్యత కూడా మనపై ఉండాలని సూచిస్తూ, కళాశాల లోపల విద్యార్థులు పరిశోధించే పిజిక్స్, కెమిస్ట్రీ ల్యాబ్ లను పరిశీలించారు. స్వచ్ఛ దనం - పచ్చదనంలో భాగంగా, కళాశాలలో ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గోని జ్యోతి ప్రచోదన చెసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీ అందరిని చూస్తుంటే నా చిన్నప్పటి స్కూల్ జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని ఆనందోత్సవంతో చెప్పుకొచ్చారు. పుట్టిన ప్రతి ఒక్కరికి అన్ని సౌకర్యాలు లభించవు నేను నా చిన్నతనంలో రాత్రి వేళల్లో కరెంటు కోతలు బాగా ఉండేవి క్యాండిల్స్, ల్యామ్ పు పెట్టుకుని రాత్రంతా చదివాను. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో వివిద శాఖల అధికారులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, వర్గల్ మండలం ప్రత్యేక అధికారి కవిత, తాసిల్దార్ బాలరాజు, ఎంపీడీవో విజయలక్ష్మి, పాఠశాల కళశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛదానం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వరంగల్ సీపీ సూచనల మేరకు కొడకండ్ల మండల కేంద్రంలోని పోలీస్ సిబ్బందితో కలిసి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో పాలకుర్తి సీఐ జి మహేందర్ రెడ్డి, ఎస్సై శ్రవణ్ కుమార్ లు మొక్కలు నాటారు.

*-పాలకుర్తి, ఆగస్టు 9 (నిఘా న్యూస్):*

## శంకర్ రెడ్డి మృతికి ఎమ్మెల్యే సంతాపం



**పలమనేరు, అగస్టు 9 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా వీ.కోట మండలతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి తన సంతాపాన్ని తెలియజేశారు. వీ.కోట మండలం ఓగు పంచాయతీ ఆలవారిపల్లికి చెందిన శంకర్ రెడ్డి మండల రైతు విభాగం కార్యదర్శిగా పనిచేస్తున్నారు. గురువారం రాత్రి గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మృతి చెందారు.దీంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మండల టిడిపి నాయకులుతో కలిసి వెళ్ళి శంకర్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబీకులను ఓదర్చి తమ సానుభూతిని వ్యక్తపరిచారు. పార్టీ ఓ మంచి నాయకున్ని కోల్పోయిందని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంతాప కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న నిర్మలారెడ్డి



**పటాన్ చెరు, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ బాగుండాలని రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ(టీజీఐఐసీ) చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలమురళితో కలిసి నిర్మల జగ్గారెడ్డి శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం చార్మినార్ లోని భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అక్కలి శ్రీనివాస్ ముదిరాజ్, సాయికుమార్ ముదిరాజ్, నితీష్ ముదిరాజ్, గాలయ్య యాదవ్, విజయ్, మల్లేష్ యాదవ్, భువన్ నాగేంద్ర, ఈశ్వర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**వలిగొండ, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున 64వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో యువజన కాంగ్రెస్ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పుసుకూరి లింగస్వామి, మండల అధ్యక్షుడు బత్తిని నగేష్ గౌడ్, బత్తిని వరుణ్, చినపాక నరేందర్, బత్తిని అరుణ్, మైసోళ్ళ వినోద్, మైసోళ్ళ ప్రవీణ్, బుగ్గ ఉదయ్, రేవెల్లి వినేష్, ఓర్సు మనోజ్, పబ్బు శివ, చిప్పలపల్లి విన్ను తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి నరసింహ స్వామీ కళ్యాణోత్సవం ప్రారంభం



**పాలకుర్తి, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** జనగామ జిల్లాలోని పాలకుర్తి మండలం కోతులబాద్ గ్రామ శివారు గబ్బేట గుట్టపై వెలిసిన లక్ష్మి నరసింహస్వామీ కళ్యాణోత్సవం(శనివారం)నుంచిశ్రావణమాసంనెలరోజులపాటు నిర్వహించ బోయే కార్యక్రమానికి. ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే, మామిడాల. యశస్వినీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఝూన్సీ రెడ్డి హాజరైనారు. తరతరాల నుంచి ఈ ప్రాంతంలో ప్రతి శ్రావణ మాసంలో శ్రీలక్ష్మి నర్సింహా స్వామి కళ్యాణోత్సవాలు ప్రతి సోమ, శనివారంలో నెల రోజులపాటు ఘనంగా జరిగేవనితెలిపారు.ఈప్రాంతంలోనీకళ్యాణోత్సవాలకుసమీపదూర ప్రాంతాలైన స్టేషన్ ఘనపూర్, ధర్మసాగర్, రఘునాధపల్లి, మండలాలకు చెందిన వేలాది ప్రజలు, భక్తులు అనేకమంది ఇక్కడకు వచ్చిప్రత్యేక పూజలు చేసుకుంటూ అయొక్క భగవంతుని దీవెనలు ,ఆశీస్సులు పొందుతూ అయూరారోగ్యాలతో చల్లగా సుఖసంతోషాలతో ఉండే వారని గ్రామస్తులు చెబుతున్నారు. కాలంగడిసిన తరుణంలో ఇక్కడ కళ్యోత్సవం నిర్వహించక పోవడం జరిగిందన్నారు. ఇక్కడ కోతులబాద్ గుట్టపై. స్వయంభు వెలిసి నిలిచిన శ్రీలక్ష్మినరసింహస్వామి కళ్యాణోత్సవంపున,నిర్వహణ రోడ్డునిర్మాణ పనులకు ఈసమయంలో ఆర్థిక. సహాయసహ కారాలు అందజేస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల. యశస్వినీ రెడ్డి, నియోజక కాంగ్రెస్పార్టీ ఇంచార్జీ అనుమండ్ల. ఝూన్సీ రాజేందర్ రెడ్డిలకు. కోతులబాద్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

యువజన కాంగ్రెస్..

# ఆవిర్భావ వేడుకల్లో అచ్చంపేట నేతలు



**అచ్చంపేట, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** కేంద్రంలో ఆల్ ఇండియా యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఢిల్లీలోని జాతీయ యువజన ఆఫీసులో ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గనికి చెందినటువంటి తాజా మాజీ సర్పంచ్,బాల్మూర్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ.యూత్ కాంగ్రెస్ ఏర్పాటయి 64 సంవత్సరాలు కావస్తుంది. కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలుగా నిలిచేది యువతే అని ఏపార్టీలైన నిలబడాలంటే యువత ముందు ఉండాల్సిందేనని రాజకీయంగా ఎదగడానికి ఎలాంటి రాజకీయ వారసత్వాల సంబంధాలు లేకుండా ఒక కార్యకర్తగా పార్టీలో ఉంటూ యూత్ కాంగ్రెస్లో ముఖ్య పాత్ర పోషించిన ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ యువతను గుర్తిస్తుందని అన్నారు.ఇప్పుడు ఉన్నటువంటి ఉన్నతమైన పదవుల్లో కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నుండి ఎన్నుకోబడి ఉన్నతమైన పదవులను పొందగలిగారని యువజన కాంగ్రెస్ కొత్త కమిటీ ఎలక్షన్లు నడుస్తున్న సందర్భంలో ప్రతి ఒక్క యువత చురుగ్గా పాల్గొని ఒక మంచి యువ నాయకుని ఎన్నుకొని రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ముఖ్య పాత్ర పోషించిందని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ముఖ్య పాత్ర వహించి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎనిక చెన్నయ్య,గంధం స్వామి,సంగి ప్రహ్లాద్,యాట స్వామి,తైలి శ్రీధర్ పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం



తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి

**పెబ్బేరు, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని ప్రజా సంఘాల నాయకులు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా క్విట్ ఇండియా స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్,రాము,జిల్లా నాయకులు ఉషన్న,మన్యం, హమాలి సంఘం అధ్యక్షులు ఆంజనేయులు వెంకటేష్ పాల్గొన్నారు.

# గుండ్ల పోచంపల్లిలో వనమహోత్సవం



**గుండ్ల పోచంపల్లి, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** మున్సిపల్ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమాన్ని అటహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ దామన్న గారి ప్రభాకర్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛ ధనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగిందన్నారు. మొక్కలను నాటడం వల్ల భావితరాలకు ఎంతో మేలు జరుగుతుందని, నాటిన మొక్కలను పరిరక్షించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మాజీ మద్దుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం మనందరి బాధ్యత

### మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న



**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 9 (నిఘా న్యూస్):** మొక్కలు నాటడం మనందరి బాధ్యత అని చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి 9వ వార్డులో చైర్ పర్సన్ చెవుల స్వప్న అధ్యక్షతన వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటి ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ్ శేఖర్ రెడ్డి, కమిషనర్ ఎస్. రవీందర్ రెడ్డి, డి ఈ శివానందం, సూర్య వంశీ కాలనీ వాసులు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

### మున్సిపల్ చైర్మన్ పాండు రంగారెడ్డి పూజలు



**అమీన్ పూర్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాగుల పంచమి పర్వదినం పురస్కరించుకొని. నాగుల పంచమి పర్వదినం సందర్భంగా నాగదేవత ఆలయాలను, పుట్టలను దర్శించుకున్నారు. పుట్ట పాలు పోసి నాగదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు కట్ట సమీపంలోని నాగులమ్మ దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రుశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షునిగా బైరి నాగరాజు



**వరంగల్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బైరి నాగరాజు నియమితులయ్యారు శుక్రవారం రోజున జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ తెలిపారు. బైరి నాగరాజు గత 25 సంవత్సరాల నుండి బిజెపి పార్టీలో క్రియాశీలక మెంబర్ తీసుకొని ఈరోజు వరకు పార్టీకి సేవలు చేసినందుకు గుర్తించి నాగరాజును నియమించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు జిల్లా సంఘ బాధ్యులకు నాగరాజు కృతజ్ఞతలు తెలియ చేసినారు నాగరాజు నియామకం పట్ల నగర నాయకులు డివిజన్ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి సరుకులు అందజేత



**వలిగొండ, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన యువకుడు మంగ వినయ్ (25) అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన గోల్ల పెద్ద భిక్షం ఒక క్వింటాల్ బియ్యాన్ని శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి బెలిదే నాగేశ్వర్, గోల్ల అవినాష్,పాలెర్ల మహేష్, గోల్ల ప్రవీణ్,మైసోళ్ల వెంకటేష్, గోల్ల నవీన్,గోల్ల శ్రీనివాస్, గోల్ల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో రాణించాలి

### న్యాయవాది శ్రీధర్ రెడ్డి

**కర్నూల్, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** ఈనెల 10, 11 తేదీలలో చిత్తూరు జిల్లా వి.కోట పట్టణంలో జరగబోయే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనే కర్నూలు జట్లు శుక్రవారం బయలు దేరాయి. క్రీడాకారులకు అభినందనలు తెలియజేయడానికి జిల్లా ప్రముఖ న్యాయవాది శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుత క్రీడా నైపుణ్యం ప్రదర్శించి విజేతలగా రాణించాలని తెలిపారు. అలాగే రాష్ట్ర జట్టులోకి కూడా జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యేలా కృషి తెలిపారు. తనకు క్రీడలన్న క్రీడాకారులన్న ఎంతో ఇష్టమని క్రీడాకారులకు ప్రోత్సహించడానికి ఎల్లప్పుడూ సిద్ధమేనని అర్హులైన క్రీడాకారులకు అన్ని విధాలుగా సాయం చేయడానికి ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు షూటింగ్ బాల్ కోచ్ మల్లికార్జునతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవేంద్ర మధు ప్రభాకర్ యాదవ్ దివాకర్ నాగేశ్వరి, అమృత రాజేశ్వరి సురేష్, రాహుల్, జాకీర్ సుభాన్ భాష, రవి భాస్కర్ రెడ్డి, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## కాళహస్తిలో భూ సమస్యలను పరిష్కరించండి

### తహసిల్దార్‌కు సిపిఐ వినతి పత్రం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత రెవెన్యూ అధికారి వి.మధుసూదన్ రావును, సిపిఐ మండల కార్యదర్శి రుద్రపాక శ్రీనివాసులు మండలంలోని భూ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముఖ్య అతిథిగా నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడుతూ మండలంలో గ్రామాల వారిగా భూ సమస్యలు ఎన్నో ఉన్నాయి. తొట్టంబేడు కారకొల్లు బోను పల్లి సేమూరు తదితర గ్రామాలలో సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వంలో రౌతు సూరమాల గ్రామాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ 50 కుటుంబాల వారికి ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకములు ఇచ్చారని ఆ భూమిని నమ్ముకొని నిరుపేదలు ఎండిన డొక్కలతో కూలి నాలి చేసుకొని జీవనం గడుపుతున్నారని అలాంటి భూములను ప్రభుత్వ రికార్డులలో లబ్ధిదారుల పేర్లను రద్దు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నష్టపరహారం ఇవ్వకుండా ఎలా మారుస్తారని మండి పడ్డారు. వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి మించల శివకుమార్ మాట్లాడుతూ కోనేరు రంగారావు సిఫారసు మేరకు సిఫారసు మేరకు ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని, స్మశాన స్థలానికి దారి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధనంజయలు ధనంజయలో బాబు చంద్రశేఖర్ మాసారుపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## దమ్రు వాయించి... గిన్నిస్ రికార్డు సృష్టించిన భక్తులు





**ఉజ్జయిని, ఆగస్ట్ 9 (నిఘా న్యూస్):** పవిత్ర శ్రావణ మాసం సందర్భంగా ఉజ్జయినిలోని శక్తి పథ్ మహాకాల్ లోక్ వద్ద 1,500 మంది భక్తులు ఏకకాలంలో దమ్రు వాయించి గిన్నిస్ రికార్డు సృష్టించారని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ హైదరాబాద్ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ చారిత్రాత్మక విజయానికి అన్ని ప్రమాణాలను చేరుకునేలా ప్రపంచ రికార్డ్ కన్సల్టెంట్ నిశ్చల్ బరోట్ ఈ రికార్డు ప్రయత్నాన్ని రూపొందించి అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఉమేష్ నాథ్ జీ మహరాజ్, ఎంపీ అనిల్ ఫిరోజియా, ఉజ్జయిని ఉత్తర ఎమ్మెల్యే అనిల్ కలుహెడా, ఘటియా ఎమ్మెల్యే సతీష్ మాలవీయ, ఉజ్జయిని మేయర్ ముఖేష్ తత్వాల్, ఉజ్జయిని మున్సిపల్ కార్పొరేషన్ చైర్ పర్సన్ కళావతి యాదవ్, మున్సిపల్ జిల్లా చైర్మన్ వివేక్ జోషి, ఉజ్జయిని నార్త్ లెజిస్లేటివ్ అసెంబ్లీ కన్వీనర్ జగదీష్ పంచాల్ పాల్గొన్నట్లు తెలిపారు.

## కోడిపందాలపై పోలీసుల దాడి



**అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 9(నిఘా న్యూస్):** అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురంలో నమ్మదగిన సమాచారం మేరకు, జటంగి. రంగయ్య జామాయిల్ తోటలో కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి ఎస్సై చంద్రశేఖర్, పోలీసు సిబ్బందితో దాడులు నిర్వహించారు. పోలీసులు జీవన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ఉద్యోగులపై వేధింపులు తగదు



### తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి

**తిరుపతి, అగస్టు 9(నిఘా న్యూస్):** టీటీడీలో పని చేస్తున్న దాదాపు 50 మందికి పైగా ఇంజినీరింగ్, ఇతర శాఖల ఉద్యోగులకు స్టేట్ విజిలెన్స్ విభాగం షోకాజ్ నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని తిరుపతి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మద్దిల గురుమూర్తి అన్నారు.ఇది ఉద్యోగస్తుల్ని బెదిరించడమే అని ఆయన పేర్కొన్నారు. తక్షణం ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులెవరూ ఆందోళన చెందొద్దని, మీ పార్లమెంట్ సభ్యుడిగా ఎల్లవేళలా అండగా వుంటానని ఆయన భరోసా ఇచ్చారు. టీటీడీ ఉన్నతాధికారులు, కూటమి ప్రభుత్వం ఉద్యోగుల వేధింపు విధానాల్ని మానుకోకపోతే పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లడానికి కూడా వెనుకాడనని ఆయన హెచ్చరించారు.

**ఎవరిపై కోపంతో ఎవరిని వేధిస్తున్నారు**

రాజకీయంగా ప్రత్యర్థులమైన తమపై కోపంతో, ఉద్యోగుల్ని వేధించడం హేయం అని ఆయన అన్నారు. నెల రోజులుగా విజిలెన్స్ విభాగం టీటీడీలో అణువణువునా శోధించారన్నారు. అయినప్పటికీ కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేక పోయారని ఆయన అన్నారు. ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం విజిలెన్స్ అధికారులు టీటీడీ ఉద్యోగుల్ని అవమానించేలా, కించపరిచేలా నోటీసులు ఇచ్చారన్నారు. శ్రీవారి దర్శనానికి వచ్చే కోట్లాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలతో నడుస్తున్న సంస్థ టీటీడీ అని అన్నారు. ఇందుకు కారణం ఉద్యోగుల నిబద్ధతే అని ఆయన ప్రశంసించారు. వారి సేవల్ని దృష్టిలో పెట్టుకుని మా నాయకుడు భూమన కరుణాకరరెడ్డి టీటీడీ చైర్మన్‌గా దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల ఇళ్ల స్థలాల కల నెరవేర్చిన ఘనత తమ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. అలాగే చిరు ఉద్యోగులకు జీతాలు పెంచి, వారికి న్యాయం చేశారని ఆయన తెలిపారు. అయినప్పటికీ టీటీడీ ఉద్యోగుల్లో మెజార్టీ ఓటర్లు కూటమికి ఏదో ఆశించి అండగా నిలిచిన పుణ్యానికి బహుమానంగా వేధింపులు ఇస్తారా, అని ఆయన నిలదీశారు.

**టీటీడీ ఉద్యోగులకు అండగా వుంటా**

కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో అనూహ్యంగా వేధింపులను ఎదుర్కొంటున్న టీటీడీ ఉద్యోగులకు అండగా వుంటానని, ఎవరూ భయపడొద్దని ఆయన భరోసా ఇచ్చారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇప్పటికైనా టీటీడీ, ప్రభుత్వ తీరు మారకపోతే పార్లమెంట్‌లో గళమెత్తుతానని ఆయన హెచ్చరించారు.

## తపాల బీమా... కుటుంబానికి కొండంత ధీమా



కనకాపూర్‌లో అవగాహన సదస్సు

**లోకేశ్వరం, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** చిన్న మొత్తాల పొదుపు ఖాతాలు అందిస్తున్న పోస్టాఫీస్ బీమాతో కుటుంబాలకు భరోసా నిస్తుందని భైంసా సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ అన్నారు. శుక్రవారం,లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో పోస్టాఫీస్ లో ఖాతాదారులకు అందుతున్న తపాలా బీమా సేవలపై ఆయన అవగాహన కల్పించారు. తక్కువ మొత్తంలో ప్రీమియం చెల్లించి 10లక్షల వరకు బీమా పొందవచ్చునన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఎన్నో రకాల ప్రమాద బీమా అందుబాటులో ఉన్నప్పటికీ పోస్టాఫీస్ బీమాలో చేరితే పాలసీదారుడి కుటుంబానికి భరోసా ఇవ్వనుందని పేర్కొన్నారు. పోస్టాఫీస్లో రూ.200 చెల్లించి, ఆధార్ నమోదుతో ఖాతా తెరవాలని ఆయన సూచించారు.

ఏడాదికోసారి రూ.520లోగాని, రూ.749తోగాని బీమా పాలసీ తీసుకొని, ప్రతి ఏటా ప్రీమియాలను క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. 18 నుంచి 65 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరూ బీమా తీసుకునేందుకు అర్హులని ఆయన పేర్కొన్నారు. బీమాపై విస్తృత ప్రచారం చేసేందుకు అధికారులు, సిబ్బంది పాటుపడాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కనకాపూర్ మాజీ సర్పంచ్ సాలయి నరేష్, ఆయా గ్రామాల బీపీఎంలు గ్రామస్తులు,తదితరులు ఉన్నారు.

## మాజీ అయిన పీర్జాదిగూడ మేయర్ జక్క



- నూతన మేయర్ గా అమర్ సింగ్
- శుభాకాంక్షలు తెలిపిన పిఎంసి కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి

**మేడిపల్లి, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో నెగ్గి పిఎంసి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. 21మంది కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు నూతన మేయర్ గా అమర్ సింగ్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. దీంతో కీసర ఆర్డీవో అవిశ్వాసంలో కాంగ్రెస్ పార్టీ నెగ్గినట్లు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అమర్ సింగ్ ను మేయర్ గా ప్రకటించారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి స్పందిస్తూ నాలుగున్నర ఏళ్లుగా బిఆర్ఎస్ పాలకుల ఏకపక్ష నిర్ణయాలు, అవినీతి అక్రమాలపై కాంగ్రెస్ పార్టీ సందించిన అవిశ్వాస అస్త్రం నేడు విజయవంత మైందని అన్నారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ ల సారథ్యంలో నూతన పాలకవర్గంలో పీర్జాదిగూడ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా మేయర్ పీఠం కోసం సాగుతున్న ఈ పోరులో పాల్గొన్న ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడికి నూతన మేయర్‌గా ఎన్నికైన అమర్ సింగ్ కు, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులందరికీ తుంగతుర్తి రవి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## చిన్నారి మిస్సింగ్ కేసులో ఎఫ్ఐఆర్

- పెంచుకుంటున్న వారి నుంచి పాపను చైల్డ్ కేర్ హెూమ్ కు తరలింపు
- ఘటనలో ప్రత్యక్షంగా భాగస్వామ్యం అయిన ఏఎన్ఎంపై కేసు
- నిబంధనల మేరకు దత్తత తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**కోరుకొండ, ఆగస్టు 9 (నిఘ న్యూస్):** రాజానగరం మండలం తూర్పు గానుగూడెం గ్రామంలో చట్ట వ్యతిరేకంగా,ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి ఆడపిల్లను వేరొకరికి అప్పగించిన కేసు విషయంలో ప్రత్యక్షంగా భాగస్వామ్యం అయిన వైద్య సిబ్బందిపై ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజానగరం మండలం తూర్పుగానుగూడెం గ్రామానికి చెందిన ఓ తల్లి కుమార్తెను చట్ట వ్యతిరేకంగా వేరొకరికి అప్పగించడం జరిగిందని తమకు న్యాయం చేయాలని తల్లి కోరడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. ఈ ఘటనపై విచారణ చెపట్టాల్సిందిగా ఐసిడి ఎస్, పిడి ఆదేశించడం జరిగిందన్నారు. ఈ ఘటనలో ప్రత్యక్షంగా భాగస్వామ్యం అయిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఏఎన్ఎంలు చిక్కాల అనురాధ, పేకల గంగమ్మలపై రాజానగరం పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చెయ్యడం జరిగిందని తెలిపారు. పిల్లలను దత్తత తీసుకునే క్రమములో తప్పనిసరిగా చట్ట పరిధిలో, ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు మాత్రమే చేపట్టవలసి ఉంటుందని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ చట్టాలను గౌరవించాల్సిన సామాజిక బాధ్యతే కాకుండా, మార్గదర్శకాలు మేరకు మాత్రమే పిల్లలను పెంచుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇటువంటి ఘటనల్లో పాల్గొన్న, భాగస్వామ్యం అయ్యే వాటిపై ఎఫ్ఐఆర్ నమోదు చెయ్యడం జరుగుతుందని హెచ్చరించారు. ఇద్దరు ఉద్యోగుల పై సెక్షన్ 363, 365రీడ్ విత్ 34 ఐపిసి 3(2)(వివో) ఎస్సి ఎస్టి పీఓఏ యాక్ట్ ప్రకారం ఎఫ్ ఐ ఆర్ నమోదు చెయ్యడం జరిగిందనీ కలెక్టరు తెలిపారు. పెంచుకున్న వారి నుంచి పాపను తీసుకుని రావడం జరిగిందనీ, రాజమహేంద్రవరం చోల్డ్ కేర్ హెూం కు తరలించి సంరక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రాజ్ కుమార్ ను ఆదేశించడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలను దత్తత ఇచ్చే సందర్భంలో ప్రభుత్వ మార్గ దర్శకాలు పాటించాలని కలెక్టర్ ప్రశాంతి కోరారు.

## ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పొద్దు

### పెండింగ్‌లో పెట్టకుండా ఫిర్యాదులను పరిష్కరించాలి తహసీల్దార్ వై. వెంకటేష్



**తాండూరు, ఆగస్టు 9 (నిఘా న్యూస్):** ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ వై.వెంకటేష్ వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్ వై. వెంకటేష్ మాట్లాడుతూ రైతులకు, సాధారణ ప్రజలకు సమస్యలు ఏర్పడి కార్యాలయానికి వస్తే సకాలంలో సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సమస్యల కోసం, సాధారణ ప్రజల సమస్యల కోసం కార్యాలయం చుట్టూ తిరగకుండా చూడాలని కార్యాలయ సిబ్బందికి సూచించడం జరుగుతుందని వెల్లడించారు. విద్యార్థులు ఉన్నత చదువుల నిమిత్తం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల నిమిత్తం కార్యాలయానికి చేరుకుని దరఖాస్తు చేసుకుంటే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నిర్ణీత సమయంలో వారికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ధరణి రిజిస్ట్రేషన్ వారికి కేటాయించిన తేదీలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసి భూయజమానులకు సకాలంలో రిజిస్ట్రేషన్ ధ్రువ పత్రాలను అందేటట్లు ప్రత్యేక కృషి చేస్తున్నామని వివరించారు. సరైన సమయంలో విద్యార్థులకు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందడంతో, అదేవిధంగా నిర్ణీత సమయంలో రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ పత్రాలు భూ యజమానులకు సకాలంలో అందడంతో విద్యార్థులు, భూ యజమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆనందమే తమ వృత్తి ధర్మమని తహసీల్దార్ వై. వెంకటేష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఉప్పల్ భగాయత్ లో... అక్రమ కట్టడాలను కూల్చివేస్తాం

### ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి.ఆంజనేయులు



**ఉప్పల్, ఆగస్టు 9(నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ లేఔట్‌లో అక్రమ కట్టడాలను కూల్చివేస్తామని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి.ఆంజనేయులు హెచ్చరించారు. శుక్రవారం జిహెచ్ఎంసి కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం డిప్యూటీ కమిషనర్ నిర్వహించారు. భగాయత్‌లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్న వారు విధిగా అనుమతులు తీసుకోవాలని ఆయన సూచించారు. భగాయత్ లేఔట్ లో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులను పరిశీలిస్తున్నామని కొందరికి నోటీసులు ఇప్పటికే అందజేశామని తెలిపారు. ఇటీవల వచ్చిన ఫిర్యాదుల మేరకు మూడు అక్రమ షెడ్లను కూల్చివేసినట్లు కమిషనర్ తెలిపారు. ఉప్పల్ భగాయత్ లేఔట్ లో కొనసాగుతున్న అక్రమ కట్టడాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమస్య సమావేశంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు కేటాయించాలి



**ధర్మపురి, ఆగస్టు 9(నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్ ఆదేశాల మేరకు దర్మారం మండలం డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుండేటి సత్తయ్య ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు శుక్రవారం రోజున స్థానిక తహసిల్దార్ అంబటి రజితకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో అక్రిడేషన్లతో సంబందం లేకుండా జర్నలిస్టులకు ఇంటి స్థలంతో పాటు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు స్కూల్‌లలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వాలని, అక్రమ కేసుల నుండి రక్షణ కల్పించాలని తహసిల్దార్‌కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులమైన మాకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు పెట్టకుండా ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టు కుటుంబాలకు ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఏదుల్ల ప్రభాకర్, ఉపాధ్యక్షులు తాళ్ళ మధుకర్ గౌడ్, మూల దిలీప్ గౌడ్, కోశాధికారి బెక్కం హరి కృష్ణ, సహాయ కార్యదర్శి పిట్టల స్వరూప రాణి,కార్యవర్గ సభ్యులు బచ్చలి నర్సయ్య, పాంచాల శ్రీధర్,రాకేష్, పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com